



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 34 | ఆదివారం 14 - 9 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 34 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 14 SUNDAY SEPTEMBER 2025 PAGES : 8 Rs :2-00


## అసత్య ప్రచారం ఆపండి: జగన్ కు మంత్రి సత్యకుమార్ లేఖ



అమరావతిఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సంబంధించి పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంపై జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. ఈ విషయంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఆయన ఈరోజు ఒక లేఖ రాశారు. పీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తక్షణమే ఆపాలని ఆయన ఆ లేఖలో డిమాండ్ చేశారు. పీపీపీ విధానానికి, ప్రైవేటీకరణకు మధ్య చాలా వ్యత్యాసం ఉందని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను పునరావృతం చేయకూడదన్న ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం పీపీపీ విధానాన్ని ఎంచుకుందని తెలిపారు. "మీరు చేయలేని పనుల గురించి కూడా గొప్పలు చెప్పుకోవడం దారుణం. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి, మెడికల్ కాలేజీలపై తప్పుడు ప్రచారానికి స్వస్తి పలకాలి" అని వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలు నిర్మించామని చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవమని సత్యకుమార్ ఆరోపించారు. రూ. 8,480 కోట్ల అంచనాలతో 17 కాలేజీలను ప్రతిపాదించినా, కేవలం రూ. 1,451 కోట్ల విలువైన బిల్లులు మాత్రమే చెల్లించారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, వైసీపీ హయాంలో నిర్మించిన కాలేజీల్లో కనీసం అడ్మిషన్లు కూడా సాధించలేకపోయారని విమర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియపై దృష్టి సారించిందని మంత్రి వివరించారు. ఈ అంశంపై తాను ఇచ్చిన వివరణకు జగన్ స్పందించాలని ఆయన సవాల్ విసిరారు. గత వైసీపీ ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలు నిర్మించామని చెప్పుకోవడం పూర్తిగా అవాస్తవమని సత్యకుమార్ ఆరోపించారు.

# భారీగా జిల్లా ఎస్పీల బదిలీ

### తిరుపతికి సుబ్బరాయుడు, ఎవరెక్కడ..!!

అమరావతి: ఏపీ ప్రభుత్వం ఐపీఎస్ అధికారుల బదిలీ పై కసరత్తు పూర్తి చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఐపీఎస్ అధికారుల బదిలీల పైన నిర్ణయం తీసుకున్నారు. కసరత్తు తరువాత 14 మంది అధికారులను బదిలీ చేస్తూ నిర్ణయించారు. 14 జిల్లాల ఎస్పీలను మార్పు చేసారు. ఎస్పీల పనితీరు, శాంతిభద్రతల కోణంలో మార్పులు జరిగాయి. కాగా, 12 జిల్లాల్లో మాత్రం ప్రస్తుతం ఉన్న వారినే కొనసాగించారు. ఈ నెల 14,15 తేదీల్లో కలెక్టర్ల సదస్సు వేళ బదిలీల పైన ఈ రోజు నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ప్రభుత్వం పాలనా పరమైన ప్రక్షాళన ప్రారంభించింది. ఇప్పటికే ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం.. ఈ రోజున ఐపీఎస్ అధికారుల బదిలీ ప్రక్రియ చేపట్టింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులకు అవకాశం కల్పించగా .. మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేసారు. 12




జిల్లాల ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగించిన ప్రభుత్వం ఈ మేరకు అధికారికంగా నిర్ణయం తీసుకుంది. బిఆర్ అంబేద్కర్ కోనసీమ – రాహుల్ మీనా, బాపట్ల– ఉమామహేశ్వర్, నెల్లూరు – అజితా వేజెండ్ల, తిరుపతి – సుబ్బారాయుడు, అన్నమయ్య – ధీరజ్ కునుగిలి, కడప – నచికేత్, నంద్యాల్ – సునీల్ షెరాన్ ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడుగురు కొత్త అధికారులు.కాగా, విజయనగరం– ఎఆర్ దామోదర్, కృష్ణా – విద్యాసాగర్ నాయుడు, గుంటూరు – వకుల్ జిందాల్, పల్నాడు – డి కృష్ణారావు, ప్రకాశం– హర్షవర్ధన్ రాజు, చిత్తూరు – తుషార్ డూడి, శ్రీ సత్యసాయి – సతీష్ కుమార్ ను నియమించారు. ప్రస్తుతం గుంటూరు ఎస్పీగా ఉన్న సతీష్ కు సత్యసాయి జిల్లా బాధ్యతలు అప్పగించారు. యథాతథంగా శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి ఎస్పీలు కొనసాగనున్నారు. ఐజీ నుంచి పై స్థాయి అధికారుల బదిలీలు ఉంటాయని ప్రచారం సాగినా.. ప్రస్తుతం జిల్లాల ఎస్పీలకే బదిలీలను పరిమితం చేసారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం 86 శాతం పూర్తయింది

### రామ్మోహన్ నాయుడు



విజయనగరం: భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు 2026 జూన్‌లో ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తికావాల్సిన నిర్మాణాలు, తదితర అంశాలపై నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని సవాళ్లు ఎదురైనా జీఎంఆర్ సంస్థ పనులు ఆపడం లేదన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 86 శాతం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. విశాఖ నుంచి రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి అనేక సార్లు సమీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 7 పాయింట్లు గుర్తించామని చెప్పారు. "మార్చి, ఏప్రిల్‌లోగా ఈ రహదారి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. శ ఎలివేటెడ్ కారిడార్ కూడా ప్రతిపాదనలో ఉంది. బీచ్ కారిడార్ నిర్మాణం కోసం కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. విశాఖ నుంచి కొచ్చికి కనెక్టివిటీ కోసం వినతులు వచ్చాయి. విశాఖ నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీ పెంచేందుకు దృష్టి సారించాం." అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

### అధికారం కోసమే రాజధానిపై

## జగన్ మాట మారుస్తున్నారు: మంత్రి నారాయణ



విజయవాడ: వైకాపా అధ్యక్షుడు జగన్‌కు రాజధానిపై స్పష్టత లేదని మంత్రి నారాయణ విమర్శించారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..రాజధానిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ''రాజధానికి 30వేల ఎకరాలు కావాలని అసెంబ్లీలో జగనే చెప్పారు. ఆ తర్వాత పొలిటికల్ గేమ్‌తో మూడు ముక్కలాట ఆడారు. ఏ పార్టీ అయినా.. ప్రజల అభిప్రాయం ప్రకారం రాజకీయం చేయాలి. అనంతపురం, శ్రీకాకుళానికి అమరావతి సెంటర్ పాయింట్‌లో ఉంది. అమరావతికి రైల్వే కనెక్టవిటీ, పోర్టు, ఎయిర్ పోర్టు దగ్గరలోనే ఉన్నాయి. రాజధానిగా అమరావతిని అంగీకరించి అసెంబ్లీలో జగన్ కూడా చేతులెత్తారు. మళ్లీ ప్రభుత్వం రాగానే మాట మార్చారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని.. మళ్లీ అధికారం కోసం అమరావతి అని మాట మార్చడం కరెక్ట్ కాదు. ఇలా చేస్తే భవిష్యత్‌లో ప్రజలు ఆ 11 సీట్లు కూడా ఇవ్వరు. గదిలో కూర్చొని నలుగురైదుగురు ఇచ్చే సలహాలు పాటించకూడదు. సజ్జల ఆ పార్టీలో సీనియర్‌నేత.. ఆయన చెబితే వైకాపా చెప్పినట్టే కదా. వారి పార్టీ అభిప్రాయమే ఆయన చెప్పారు. నేను మంత్రిగా మాట్లాడితే సీఎం చంద్రబాబు చెప్పినట్టే కదా. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అమరావతి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు కలిపి భవిష్యత్తులో మహా నగరంగా చేయాల నేది సీఎం చంద్రబాబు ఆలోచన" అని మంత్రి నారాయణ వివరించారు.

**విజయవాడలో డయేరియా మూలాలు కనుక్కునేందుకు దృష్టి పెట్టాం :** విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా మూలాలు ఎక్కడున్నాయో కనుక్కొనేందుకు దృష్టి పెట్టామని మంత్రి నారాయణ తెలిపారు. ఆర్ఆర్ పేటలో శనివారం ఆయన పర్యటించారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డయేరియా మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. నూతన ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఈ సాయంత్రం లేదా రేపు ఉదయానికి నీటి పరీక్షల నివేదికలు వస్తాయన్నారు. రిపోర్టులు వచ్చాక అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. డయేరియాకు కారణం తాగునీరా లేదా ఫుడ్ పాయిజన్ అన్నది స్పష్టత రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే 15 వేల వాటర్ క్యాన్ల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 150 మంది చికిత్స తీసుకుని ఇంటికెళ్లారని వివరించారు. డయేరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ప్రజలెవరూ వదంతులు నమ్మవద్దని సూచించారు.

## ఆత్మకూరు గురుకుల పాఠశాలలో విష జ్వరాలు..



నెల్లూరు: ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో విషజ్వరాల కలకలంపై మం త్రి ఆనం రామనా రాయణ రెడ్డి అత్యవసర సమా వేశం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్ట ర్‌తో పాటు అన్ని స్థాయుల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. సంబంధిత అధికారులతో పాటు రెవెన్యూ, పోలీస్, విద్యాశాఖ, మున్సిపల్ అధికారులు గురుకుల పాఠశాల వద్దకు వెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జ్వరాల బారిన పడిన విద్యార్థినులను జిల్లా వైద్యశాలకు తరలించి తక్షణ వైద్యం అందించాలని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. వైద్య బృందాలు ఆత్మకూరు వెళ్లాయి. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. విద్యార్థుల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో విష జ్వరాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సుమారు 40 మంది వరకు విషజ్వరాల బారిన పడ్డారు. ప్రభావం ఎక్కువగా ఉండడంతో 20 మందిని ఇంటికి పంపించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. మరో 20 మంది విద్యార్థులు స్కూల్లోనే ఉండి చికిత్స తీసుకుంటు న్నట్లు చెప్పారు. శుక్రవారం స్కూల్లో మెడికల్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు చికిత్స అందించారు. మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో శానిటైజేషన్ పనులు చేపట్టారు. స్కూల్ పక్కన డంపింగ్ యార్డ్ ఉండడంతో.. విష జ్వరాలు వస్తున్నట్లు ప్రిన్సిపల్ చెబుతున్నారు.

## విశాఖలో జరగనున్న సభకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

**విశాఖ ఉక్కు పరిశ్రమపై అపోహలు సృష్టిస్తున్నారని మాధవ్ మండిపాటు**
**ప్రైవేటీకరణను భూతంలా చూపించే ప్రయత్నం చేస్తున్నారన్న మాధవ్**
**మూడు రాజధానుల పేరుతో జగన్ డ్రామాలాడారని విమర్శ**



విశాఖపట్నం: విశాఖ ఉక్కు పరిశ్రమ విషయ ంలో కొందరు పనిగట్టుకొని అపోహలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మండిప డ్డారు. కేంద్రం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీతో స్టీల్ ప్లాంట్ పురోభివృద్ధి సాధిస్తోందని, ఈ మంచి విషయాన్ని ప్రజలకు ఎందుకు చెప్పడం లేదని ఆయన ప్రశ్నించారు. విశాఖలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖలోని రైల్వే మైదానంలో 'సారథ్యం' భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడిం చారు. కడప నుంచి ప్రారంభమైన సారథ్యం యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై పీవీఎన్ మాధవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మూడు రాజధానుల పేరుతో జగన్మోహన్ రెడ్డి డ్రామాలాడి, ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను కూడా దారి మళ్లించిందని ఆరోపిం చారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. ప్రైవేటీ కరణను ఒక భూతంలా చూపించే ప్రయత్నం చేస్తున్నారని, కానీ ఇది అన్ని దేశాల్లోనూ జరుగుతున్న ప్రక్రియేనని అన్నారు. స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని తొలుత కోరింది బీజేపీయేనని ఆయన గుర్తుచేశా రు. ఎన్డీఏ సారథ్యంలో పోలవరం ప్రాజెక్ట్, అమరావతి రాజధాని నిర్మాణం పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని మాధవ్ తెలిపారు. అలాగే, ఈ నెల 17వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపట్నంలో పర్యటించనున్నారని ఆయన వెల్లడించారు.

### జగన్ మళ్లీ సీఎం అయితే..

## పాలన అమరావతి నుంచే: సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి: ఏపీ రాజధాని విషయంలో వైసీపీ తన వైఖరిని స్పష్టం చేసింది. భవిష్యత్తులో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమరావతి నుంచే పరిపాలన సాగిస్తారని ఆ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. విశాఖపట్నం వెళ్లే ఆలోచన లేదని, అమరావతే రాష్ట్ర రాజధానిగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నిన్న మంగళగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిసి సజ్జల ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురావడానికి గల కారణాలను సజ్జల వివరించారు. "అమరావతి నిర్మాణానికి సుమారు లక్ష కోట్ల రూపాయలు ఖర్చవుతుందని చంద్రబాబే చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంత పెద్ద మొత్తంలో భారం మోయలేదనే ఉద్దేశంతోనే జగన్ మూడు రాజధానుల ఆలోచన చేశారు. అందులో అమరావతి కూడా ఒకటి" అని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో గెలిచి ఉంటే జగన్ తప్పకుండా విశాఖ నుంచే పాలించేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. ఈ విషయంపై ఇటీవల జరిగిన మీడియా సమావేశంలో జగనే స్వయంగా స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు. 2019కి ముందు జగన్‌కు మూడు రాజధానుల ఆలోచన లేదని సజ్జల తెలిపారు. రాజధానికి ప్రభుత్వ భూమి అయితే మంచిదని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో చెప్పారని, అందుకే ఆయన ఇక్కడ ఇల్లు కూడా కట్టుకున్నారని అన్నారు. అమరావతిలో కొత్తగా భవనాలు నిర్మించాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న సచివాలయం పరిపాలనకు సరిపోతుందని అభిప్రాయపడ్డారు. గుంటూరు, విజయవాడ, మచిలీపట్నం కలిపి ఒక మెగా సిటీగా అభివృద్ధి చేస్తే చాలని ఆయన సూచించారు. ఈ సందర్భ ంగా ప్రస్తుత ప్రభుత్వంపై సజ్జల విమర్శలు చేశారు. తమ పార్టీ నాయకులపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తామనే విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని, వారికి కచ్చితంగా హెచ్చరికలు ఇవ్వాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. శుక్రవారం మంగళగిరిలో జరిగిన 'వే2న్యూస్' కాంక్లేవ్‌లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనా థ్‌రెడ్డితో కలిసి సజ్జల పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.

# సీఎంఏఐడి యాప్ ద్వారా రైతులకు యూరియాను అందజేయాలి

## జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 13: బాపట్ల జిల్లా కలెక్టర్ గా శనివారం భాధ్యతలు స్వీకరించిన అన0తరం జిల్లా కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉన్న మార్క్ఫెడ్ స్టాక్ స్టోర్ చేసే అవేజ్ గౌడౌన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఇంతవరకు ఎంత యూరియా వచ్చింది, రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్ లకు ఎంత యూరియా పంపించారు, గతేడాదికన్నా ఎక్కువ వచ్చిందా, తక్కువ వచ్చిందా, ఎంత నిల్వ ఉంది, యూరియా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా తదితర వివరాలను వ్యవసాయ అధికారుల ను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అవేజ్ గౌడౌన్ నుంచి రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్ లకు యూరియా పంపించడంపై దృష్టి సారించాలన్నారు. సీఎంఏఐడి యాప్ ద్వారా రైతులకు యూరియాను అందజేయాలని, రైతులు యూరియా కొనుగోలులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే లేదా అధిక ధరల అమ్మకాలుకు సంబంధించి రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు చూచించారు.ఎరువుల కోసం వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్ డి ఓ, గ్లోరియా, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా కలెక్టర్ గా భాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్..



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 13: బాపట్ల జిల్లా కలెక్టర్ గా డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా.వాసుదేవ వినోద్ కుమార్ కు ఇంచార్జి జేసీ గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లి కార్జునరావు, అధికారులు వేద మంత్రోచ్చారణల మధ్య ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ వినోద్ కుమార్ మొదటిగా ఎంబీబీఎస్ పూర్తి చేసి డాక్టర్ అయ్యారు. ఆ తరువాత 2004 -2005 ఐఏఎస్ బ్యాచ్ కు ఎంపికయ్యారు. గతంలోనే అనంతపురం ఉమ్మడి జిల్లా ట్రెయినీ కలెక్టర్ గా తన కెరీర్ ప్రారంభించారు. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీగా, రంపచోడవరం సబ్ కలెక్టర్ గా, నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా సేవలందించారు. పార్వతీపురం ట్రైబల్ వెల్ఫేర్ లోను సేవలందించారు, గ్రామీణ తాగు నీరు మైండ్స్ ల్యాండ్ తదితర శాఖల్లో పని చేశారు. 2024 ఏప్రిల్ 3న అనంతపురం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. నేడు జరిగిన 12 మంది కలెక్టర్ల బదిలీల్లో భాగంగా బాపట్ల జిల్లాకు నాలుగవ కలెక్టర్ గా డాక్టర్ వినోద్ కుమార్



ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలుచేస్తానని, ప్రజలకు అవస రమైన సౌకర్యాలను అందించే దిశగా పని చేస్తానని జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. అనతరం కలెక్టరేట్ లోని కార్యాలయములను పరిశీలించి కార్యాల యములలో పనిచేస్తున్న సిబ్బందిని కలిసి వివరాలు అడిగి తెలుసు కున్నారు.

# వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వినుకొండ,సెప్టెంబర్ 13 : ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. శనివారం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆస్పత్రిలో ఉన్న రోగులను అడిగి ఆరా తీశారు. డైలీ అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. రిజిస్టర్లో డాక్టర్లు అటెండెన్స్ ఉన్నాయి కానీ విధుల్లో లేకపోవడాన్ని గుర్తించారు. సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకుని అటెండెన్స్ లో సంతకాలు పెట్టి విధుల్లో లేకుండా వెళ్లిన వైద్యుల వివరాలు అడిగి తెలుసుకుని చర్యల నిమిత్తం ఉన్నతాధికారులను ఆదేశించారు. మందులు నిల్వచేసే ఫార్మసీని సందర్శించి మెడిసిన్ వివరాలు తెలుసుకున్నారు. కాన్పుల వార్డు, జనరల్ వార్డుల్లో రోగులను పలకరించి వైద్యం అందే తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సిబ్బంది పనితీరును మార్చుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. కొందరు వైద్యుల నిర్లక్ష్యం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదలే అధికంగా వైద్యం కోసం వస్తారని అటువంటి వారికి అన్ని వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో వైద్యం అందించాల్సిన కనీస బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ప్రతిరోజు 300 పైగా రోగులు వస్తున్నారని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి



సేవలు అందించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో ఉన్న వైద్యుల కొరత, ఆసుపత్రిలో అవసరమైన పరికరాలు, జనరేటర్ తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.

# ఆలయాల్లో జరిగే వివాహాలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

- ప్రతి వివాహం తప్పనిసరిగా రిజిస్టర్ కావాలి
- బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి సమష్టి భాగస్వామ్యం అవసరం
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ,సెప్టెంబర్ 13 : ఆలయాల్లో జరిగే వివాహాలపై ఆయా ఆలయాల అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని.. ప్రతి వివాహం తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శనివారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టర్ కార్యాలయ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వాసవ్య మహిళా మండలి, జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ స్వచ్ఛంధ సంస్థల భాగస్వామ్యంతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మత పెద్దలు.. పేరిట ప్రత్యేక సమావేశం జరిగింది. విజయవాడ నగరంతో పాటు జిల్లాలోని వివిధ దేవాలయాల అధికారులు హాజరైన ఈ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని సమాజ నిర్మాణానికి సమష్టి భాగస్వామ్యం అవసరమని.. బాల్య వివాహ రహిత జిల్లాగా ఎన్‌టీఆర్ జిల్లాను తీర్చిదిద్ది, ఆదర్శంగా నిలపడంలో ప్రతిఒక్కరూ చేయిచేయి కలపాలని పేర్కొన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు నిబద్ధతతో కృషిచేయాల్సి ఉందన్నారు. ఈ వసుధైవ కుటుంబంలో భాగమైన మనందరం బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, బాల్య వివాహాలు జరక్కుండా కలిసి కట్టుగా కృషిచేయాల్సి ఉందన్నారు. చట్టాలను గౌరవిస్తూ, నిబంధనలు పాటిస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గళమెత్తాల్సిన అవసరము ఒదన్నారు. ప్రతి దేవాలయంలో వివాహానికి అర్హత వయసు, వయసు ధ్రువీకరణపత్రాలు, చట్ట నియమ నిబంధనలు తెలియజేసేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయాల్లో జరిగే వివాహాలపై ఈవోలు ప్రత్యేకంగా దృష్టిసారించి, పర్యవేక్షించాలని సూచించారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలపై ఫిర్యాదు చేసేందుకు 112 నంబరుతో పాటు ఛైల్డ్ హెల్ప్ లైన్ 1098కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆలయాల్లో ప్రదర్శించాల్సిన వివరాలతో కూడిన నమూనా పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ.. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆలయాల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో వాసవ్య మహిళా మండలి ప్రెసిడెంట్ డా. బి.కీర్తి, ఎండోమెంట్ ఏసీ షణ్ముఖ నటరాజన్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయ 36 వ వర్ధంతి జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 13: మనిషి మనసును సున్నితంగా విశ్లేషించటం లో ఆత్రేయ తనకు తానే సాటి అని రావూరి నరసింహ వర్మ ప్రశంసించారు. శనివారం బాపట్ల పట్టణంలోని జమేదార్ పేట లో ఉన్న సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన ఆచార్య ఆత్రేయ 36 వ వర్ధంతి సభకు రావూరి అధ్యక్షత వహించారు .ఆత్రేయ దాదాపు 400 చిత్రాలకు 1400 పైచిలుకు పాటలు రచించి తెలుగు సాహితీ ప్రియులను అలరించారని తెలియజేశారు. సాహితీ భారతి కోశాధికారి మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ ఆత్రేయ గొప్ప నాటక రచయిత అని కప్పలు, ఎన్జీవో, ఈనాడు వంటి అద్భుత నాటకాలు రచించారన్నారు. ప్రముఖ హిందీ పండితులు అబ్దుల్ ఖాదర్ జిలాని మాట్లాడుతూ ఆత్రేయ సన్నివేశానికి అనుగుణంగా అతి సున్నిత పదాల తో సంభాషణ రాసేవారన్నారు. సాహితీ భారతి సభ్యులు దగ్గు మల్లి శామ్యూల్ మాట్లాడుతూ ఆత్రేయ సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో పాటలు రచించే వారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ ఆత్రేయ శేషశైలావాస, ఉన్నావా అసలున్నావా, నీ సుఖమే నే కోరుచున్నా, మనసు గతి ఇంతే, వంటి అద్భుత గీతాలు రచించారని తెలియజేశారు. ఈ సభలో ఏం జాకబ్, షేక్ నిహాల్ అహ్మద్, బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి, కస్తూరి శ్రీనివాసరావు, కే కాళిదాసు తదితరులు కవి ఆత్రేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

# సమస్యలు పరిష్కరిస్తూ ఒక్కొక్కటిగా అభివృద్ధి చేస్తూ వస్తున్నాం

## త్వరలో అదనపు గదుల నిర్మాణం చేపడతాం




రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 13: గుంటూరు లోని స్థానిక మహిళా డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే మొహమ్మద్ నశీర్ అహ్మద్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం పరిశీలించారు.పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరులో ఉన్నటువంటి సమస్యలను ఒక్కొక్కటిగా అభివృద్ధి చేస్తూ వస్తున్నాం కొన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి ఇంకొన్ని సీఎస్ నిధుల ద్వారా అభివృద్ధి చేపడుతున్నాం. అందులో భాగంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ లో పేద విద్యార్థులు చక్కగా చదువుకునే విద్యార్థులు ఎంతోమంది ఉన్నారు. ఈ కాలేజీలో ఎంతో నిపుణులైన ఉన్నటు వంటి ఫ్యాకల్టీ కూడా ఉన్నారు.సుమారు 2,500 మంది విద్యార్థులు చదువుతున్న ఈ కాలేజీలో, 26 కోర్సులు ఉన్నాయి. అయితే అందుబాటులో ఉన్న క్లాసులే కాకుండా మొత్తం కలిపి 45 క్లాస్ రూములు అవసరం ఉన్నాయి.ఒక 12 క్లాసు రూమ్ లో జింటు భవనం 10,000 స్క్వేర్ ఫీట్ లో రెండున్నర కోట్లతో నిర్మించే విధంగా సిఎస్ఆర్ నిధులతో కోల్ ఇండియా సంస్థ వారి సహకారంతో ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నాం.నిధుల సమీకరణ జరిగిన తర్వాత కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపడతాం. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ దాదాపు వంద సంవత్సరాల చరిత్ర గలిగిన ఈ కాలేజ్ భవనాన్ని కొందరు పట్టించుకోని కారణంగా శిథిలావస్థకు చేరింది.అలాంటి కాలేజీని తిరిగి నిర్మించేందుకు చంద్రశేఖర్ప్రయత్నాలు చేపడుతున్నారు. సిఎస్ఆర్ నిధులతో నిర్మాణానికి ఆయన తీసుకున్న నిర్ణయం చెప్పుకోదగింది,అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో ఇంటర్మీడియట్ కళాశాలలో టాయిలెట్ నిర్మాణం కూడా చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ , జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, కాలేజ్ ప్రిన్సిపల్ జ్యోత్స్న, కార్పొరేటర్ పోతురాజు సమత తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా నూతన కలెక్టర్ కు ఘన స్వాగతం పలికిన శాసన సభ్యులు

రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 13: బాపట్ల జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినోద్ కుమార్ ను బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు, అంతరం దుశాలువాలతో సత్కరించారు.

# కేవలం రూ.4లక్షలకే కొత్త ఫ్లాట్.. ఎవరైనా తీసుకోవచ్చు.. అద్భుతమైన అవకాశం, త్వరపడండి..

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టిడ్కో ఇళ్లపై కీలక నిర్ణయం తీసుకుంది. నగరపాలక, పురపాలక సంఘాల్లోని ఖాళీ ఫ్లాట్లను వెంటనే అమ్మాలని నిర్ణయించింది. ఒకేసారి డబ్బులు చెల్లిస్తే వెంటనే ఇల్లు అప్పగిస్తారు. 365 చదరపు అడుగుల ఇల్లు రూ.3.65 లక్షలకు, 430 చదరపు అడుగుల ఇల్లు రూ.4.15 లక్షలకు లభిస్తాయి. గత ప్రభుత్వం ఇళ్లను పూర్తి చేయడంలో ఆలస్యం చేసింది, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు అందించేందుకు ప్రయత్నిస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. టిడ్కో ఆధ్వర్యంలో నిర్మించిన ఇళ్లను కొత్తవారికి ఇవ్వాలని నిర్ణయించింది. నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో ఖాళీగా ఉన్న ఫ్లాట్లను తక్షణమే అమ్మాలని చూస్తోంది. డబ్బులు ఒకేసారి చెల్లిస్తే, వెంటనే ఇల్లు అప్పగిస్తారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో కొన్ని ఇళ్లు కట్టారు. చిత్తూరు, పుత్తూరు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, గూడూరులో ఈ ఇళ్లు ఉన్నాయి. వీటిని షేర్‌వాల్ టెక్నాలజీతో నిర్మించారు. చాలా ఫ్లాట్లు ఇంకా ఖాళీగా ఉన్నాయి.ప్రభుత్వం ఈ టిడ్కో ఫ్లాట్ల ధరలను నిర్ణయించింది. 365 చదరపు అడుగుల ఇల్లు రూ.3.65 లక్షలకు.. 430 చదరపు అడుగుల ఇల్లు రూ.4.15 లక్షలకు ఇస్తారు. ఒకవేళ ఎవరైనా ఒకేసారి మొత్తం చెల్లిస్తే వెంటనే వారికి ఇళ్లు అప్పగిస్తారు. త్వరగా డబ్బులు కడితే, వెంటనే ఇల్లు మీ సొంతం అవుతుంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో టిడ్కో గృహాల నిర్మాణం ఆలస్యమైంది. చాలా చోట్ల ఇళ్లకు పార్టీ రంగులు వేశారు. కొన్ని ఇళ్లు పూర్తయినా లబ్ధిదారులకు ఇవ్వలేదు. బ్యాంకర్లు ఈఎంఐ చెల్లించాలని లబ్ధిదారులపై ఒత్తిడి చేశారు. దీంతో లబ్ధిదారులు ఈఎంఐలు ఎలా కట్టాలని ప్రశ్నించారు. దీనిపై లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తోంది.గత ప్రభుత్వ హయాంలో పురపాలక సంఘాల్లో ఏడీ టిడ్కో గృహ సముదాయాల పనులు ఆలస్యంగా జరిగాయి. కానీ ఇళ్లకు మాత్రం పార్టీ రంగులు వేశారు. కొన్ని చోట్ల ఇళ్లు పూర్తయినా లబ్ధిదారులకు ఇవ్వలేదు. చాలా మంది లబ్ధిదారులు ఇళ్లపై ఆశలు వదులుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ టిడ్కో ఇళ్ల సముదాయాల్లో ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొత్త లబ్ధిదారులకు ఇవ్వనున్నారు. లబ్ధిదారులు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. లబ్ధిదారులు డబ్బులు కడితే ఇళ్లు సొంతమవుతాయి. ఇళ్ల



నిర్మాణం కూడా త్వరలో పూర్తవుతుంది.

# ఆ నగరవాసులకు శుభవార్త..

## కొత్తగా ఆర్టీసీ సిటీ బస్సు సర్వీసులు ప్రారంభం, కీలక ప్రకటన




అమరావతి : ప్రకాశం జిల్లా ఒంగోలు నగర ప్రజలకు ఆర్టీసీ సిటీ బస్సులు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. నగరంలో రోడ్ల విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యం కోసం పది సిటీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. టిడ్కో ఇళ్లను ఆరు నెలల్లో లబ్ధిదారులకు అందిస్తామని, మాస్టర్ ప్లాన్ ప్రకారం ట్రంక్ రోడ్డును విస్తరిస్తామని ఆయన పేర్కొన్నారు.ఏపీలో మరో నగరంలో కొత్తగా ఆర్టీసీ సిటీ బస్సు సర్వీసులు రాబోతున్నాయి. ప్రకాశం జిల్లా ఒంగోలు నగర ప్రజలకు త్వరలోనే ఈ శుభవార్త అందనుంది. నగరంలో రోడ్ల విస్తరణ జరుగుతోంది.. ఈ క్రమంలో ప్రజల సౌకర్యం కోసం పది సిటీ బస్సులు ప్రవేశపెట్టనున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. అలాగే టిడ్కో ఇళ్లను ఆరు నెలల్లో లబ్ధిదారులకు అందిస్తామని చెప్పారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ట్రంక్ రోడ్డును వంద అడుగుల వరకు విస్తరించేందుకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు.కౌన్సిల్ సమావేశంలో మొత్తం 64 అంశాలపై చర్చించారు.. రెండు అంశాలను మినహా మిగిలిన అన్ని అంశాలకు ఆమోదం తెలిపారు. కొత్తపట్నం రోడ్డును మాస్టర్ ప్లాన్ ప్రకారం 80 అడుగులకు విస్తరించాలనే ప్రతిపాదనను వాయిదా వేశారు. అయ్యప్పస్వామి ఆలయ కల్యాణ మండపం అంశాన్ని కూడా వాయిదా వేశారు. ముస్లిం శ్మశానవాటిక కోసం గతంలో కేటాయించిన రెండెకరాల స్థలాన్ని రద్దు చేశారు. దాని బదులు మరోచోట మూడెకరాల స్థలం కేటాయిస్తూ తీర్మానం చేశారు. యాదవ్‌భవన్ స్థలం అంశంపై వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ ఇమ్రాన్‌ఖాన్ అసమ్మతి తెలిపారు. ఈ మేరకు మేయర్‌కు లేఖ అందజేశారు. యాదవ భవన్‌కు స్థలం రద్దు చేయడానికి ఎమ్మెల్యే వివరణ ఇచ్చారు. ముస్లిం శ్మశాన వాటికకు స్థలం కేటాయింపుపై తహసీల్దారు సమాచారం ఇచ్చారు.గత ప్రభుత్వం ఎన్నికల కోసం యాదవ భవన్ కోసం కేటాయించిన స్థలాన్ని తొందరపడి రెవెన్యూ అనుమతులు తీసుకోకుండానే కేటాయించిందన్నారు ఎమ్మెల్యే దామచర్ల. ఆ స్థలాన్ని విద్యుత్ సబ్ స్టేషన్ కోసం కేటాయించడంతో రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. అందుకే మరోచోట స్థలం కేటాయిస్తామన్నారు. ముస్లిం శ్మశాన వాటిక కోసం కేటాయించే స్థలంలో నీటి కుంటను వదిలి మిగిలిన స్థలాన్ని ఇవ్వాలని నిర్ణయించినట్లు తహసీల్దారు మధుసూదనరావు తెలిపారు. నగరంలోని కొత్తపట్నం బస్టాండు రోడ్డు విస్తరణ అంశాన్ని టీడీపీ కార్పొరేటర్లు ప్రస్తావించారు.. అక్కడి ఇళ్లు, షాపులవారితో సమావేశాలు ఏర్పాటు చేయనందున వాయిదా వేయాలని కోరారు. డిప్యూటీ మేయర్ ట్రంక్‌రోడ్డు విస్తరణలో అధికారులు నోటీసులు ఇవ్వడంలో పొరపాట్లు చేశారని అన్నారు. రామనగర్ వద్ద రోడ్డు మధ్యలో డివైడర్‌పై ఎండిపోయిన మొక్కలపై చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మరో కార్పొరేటర్ గోపిచంద్ కోరారు. మొత్తం మీద కార్పొరేషన్‌లో జరిగిన సమావేశంలో నగరానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించి.. పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. అయితే నగరంలో సిటీ బస్సులు తీసుకొస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని భావిస్తున్నారు.

# బీ ఫార్మసీ విద్యార్థిని దారుణ హత్య.. ప్రియుడి గదిలో ఏం జరిగింది?

నెల్లూరు: నెల్లూరు నగరంలో బీ ఫార్మసీ విద్యార్థిని మైథిలిప్రియను ఆమె స్నేహితుడు నిఖిల్ కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు. కరెంట్ ఆఫీస్ సెంటర్‌లో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మాట్లాడాలని పిలిచి ఈ ఘాతుకానికి ఒడిగట్టిన నిఖిల్ అనంతరం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. ప్రేమను నిరాకరించిందనే కారణంతోనే ఈ హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నెల్లూరులో బీ ఫార్మసీ విద్యార్థిని హత్య కలకలం రేపింది. నగరంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్‌లో బీఫార్మసీ ఫైనల్ ఇయర్ యువతిని.. ఆమె స్నేహితుడు కత్తితో పొడిచి చంపేశాడు. మాట్లాడాలని మైథిలిప్రియను రూమ్‌కు పిలిచి.. ప్రియుడు నిఖిల్ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. అనంతరం నిందితుడు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. అక్కడ ఉన్న మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మైథిలిప్రియను ప్రేమకు నిరాకరించడంతో నిందితుడు హతమార్చి ఉంటాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నిందితున్ని కఠినంగా శిక్షించాలని మృతురాలి బంధువులు డిమాండ్ చేస్తున్నారు. మైథిలిప్రియను మృతితో



తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీటిపర్యంతం అయ్యారు. ఈ హత్య కేసులో నిందితుడు నిఖిల్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటన నెల్లూరులో సంచలనంగా మారింది.నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో విష జ్వరాలు కలకలం రేపుతున్నాయి. దాదాపు 40 మంది విద్యార్థులు జ్వరాల బారిన పడ్డారు. జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో 20 మందిని ఇంటికి పంపించారు. మరో 20 మంది విద్యార్థులు పాఠశాలలోనే ఉండి చికిత్స పొందుతున్నారు. పాఠశాల పక్కన డంపింగ్ యార్డ్ ఉండటం వల్ల జ్వరాలు వస్తున్నాయని ప్రిన్సిపల్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. మున్సిపల్ సిబ్బంది పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు.నెల్లూరు జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా మారింది. మూడు రోజుల క్రితం వరకు ఎండలు మండిపోయాయి. ఇప్పుడు అల్పపీడనం వల్ల వాతావరణం చల్లబడింది. కానీ ఇది ప్రజలకు ఊరట కలిగించినా, వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జ్వరాలు, ఒళ్లు నొప్పులు, తలనొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. గతంలో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలు దాటాయి. ప్రజలు ఉక్కపోతతో చాలా ఇబ్బంది పడ్డారు. వైద్యులను సంప్రదించే వారి సంఖ్య పెరుగుతోంది. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్యులు సూచిస్తున్నారు.

# శంకర్‌పల్లి దారి దోపిడీ కేసు.. వెలుగులోకి సంచలన విషయం, ఏం నటించాడు భయ్యా..!

హైదరాబాద్: హైదరాబాద్ శివారు శంకర్‌పల్లిలో జరిగిన దారి దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. స్టీల్ వ్యాపారి వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న మధు అనే వ్యక్తి ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి అని తేలింది. వికారాబాద్ నుండి రూ. 40 లక్షలు తీసుకువస్తుండగా.. తన గ్యాంగ్‌తో కలిసి దోపిడీ డ్రామా ఆడి పోలీసులకు చిక్కాడు. పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.హైదరాబాద్ శివారు శంకర్‌పల్లి ప్రాంతంలో పట్టపగలు దారి దోడీపి జరిగిన విషయం తెలిసిందే. సినీ ఫక్కీలో జరిగిన ఈ దోపిడీ కేసులో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి దగ్గర డ్రైవర్‌గా పనిచేస్తున్న మధు అని పోలీసులు నిర్ధారించారు. వికారాబాద్ నుంచి రూ. 40 లక్షల నగదు తీసుకొస్తుండగా సినీ ఫక్కీలో దొంగలు దాడి చేసినట్లు డ్రామా క్రియేట్ చేసిన మధు.. తన గ్యాంగ్‌తో కలిసి ఈ నేరానికి పాల్పడ్డాడు.ఘటన వివరాల్లోకి వెళితే.. మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ తన వ్యాపారానికి సంబంధించిన రూ. 40 లక్షలు వసూలు చేయడానికి తన డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను శుక్రవారం ఉదయం వికారాబాద్ పంపించాడు. డబ్బు తీసుకుని వీరు కారులో తిరిగి వస్తుండగా.. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్-పర్వేద గ్రామాల మార్గంలోకి రాగానే వెనుక నుంచి వచ్చిన మరో కారు ఢీకొట్టింది. ఆ తర్వాత ఆ కారు రోడ్డుకు అడ్డంగా ఆగిపోయింది.మాస్కులు ధరించిన ముగ్గురు వ్యక్తులు కారు దిగి, డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను రాయితో కారు అద్దం పగలగొట్టి నకిలీ తుపాకీ, కత్తితో బెదిరించారు. వారు భయపడి డబ్బుల బ్యాగు ఇవ్వగానే నిందితులు కారులో పరారయ్యారు. అయితే వారు నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లగానే కొత్తపల్లి వద్ద దొంగలు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొని బోల్తా పడింది. ఈ క్రమంలో డబ్బులున్న బ్యాగులో కొంత మొత్తం కింద పడిపోయింది. నిందితులు సుమారు రూ. 8.5 లక్షలు అక్కడే వదిలేసి మిగతా డబ్బుతో పారిపోయారు.ఈ ఘటనపై మధు, సాయిబాబా పోలీసులకు సమాచారం అందించారు. అటుగా వచ్చిన శంకర్‌పల్లి పోలీసులు బోల్తా పడిన కారును రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న డబ్బును చూసి ఆశ్చర్యపోయారు. స్థానికుల నుంచి ఎనిమిదన్నర లక్షలు స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, నిందితులు ఉపయోగించినది నకిలీ తుపాకీ అని గుర్తించారు. అంతేకాకుండా బోల్తాపడిన కారులో పుర్రెలతో చేసిన దండలు, మద్యం సీసాలు కూడా లభ్యమయ్యాయి. ఆ కారు జడ్చర్లకు చెందిన వ్యక్తిదిగా గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు.దర్యాప్తులో భాగంగా పోలీసులకు ఈ కేసులో కొన్ని అనుమానాలు కలిగాయి. మొత్తం సంఘటనను పరిశీలించగా ఇది దారి దోపిడీ కాదని.. పక్కా ప్లాన్ ప్రకారమే ఘటన జరిగి ఉంటుందని గ్రహించారు. ఈ మేరకు డ్రైవర్ మధుపై అనుమానంతో విచారణ వేగవంతం చేశారు. వికారాబాద్ నుంచి నగదు తీసుకు వస్తున్న విషయాన్ని డ్రైవర్ మధు తన గ్యాంగ్‌కు చెప్పి.. దోపిడీకి సంబంధించిన మొత్తం ప్రణాళికను సిద్ధం చేశాడని



పోలీసులు కనుగొన్నారు. మధు, సాయిబాబాపై దాడి చేసినట్లు నటించి.. మిగతా దుండగులు డబ్బుతో పారిపోయినట్లు నిర్ధారించారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి డ్రైవర్ మధు అని తేలింది.ఈ కేసును ఛేదించడానికి పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ దోపిడీకి పాల్పడిన ఏడుగురిని జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టులతో కేసు కొలిక్కి వచ్చింది. డ్రైవర్ మధు ఒక మహా నటుడి మాదిరిగా నటించి.. తనపై దాడి జరిగినట్లు నమ్మించడానికి ప్రయత్నించినట్లు పోలీసులు వెల్లడించారు.

# తెలంగాణలో కొత్త రైల్వే లైన్.. ఈ ప్రాంతాల మీదుగానే, గోవాకు త్వరగా చేరుకోవచ్చు

హైదరాబాద్: వికారాబాద్ నుండి కృష్ణా వరకు ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్‌మెంట్ మార్పు చేశారు. దీని దూరం 130.28 కి.మీ.కు పెరిగింది. అంచనా వ్యయం రూ. 2,784.11 కోట్లకు చేరింది. కొడంగల్ పారిశ్రామిక కారిడార్ మీదుగా మార్గం సవరించారు. తునికిమెట్లలో కొత్త స్టేషన్ ప్రతిపాదించబడింది. ఈ మార్పుల వల్ల గోవాకు ప్రయాణ దూరం 40 కి.మీ. వరకు తగ్గే అవకాశం ఉంది.వికారాబాద్ నుంచి నారాయణపేట జిల్లాలోని కృష్ణా (కర్ణాటక సరిహద్దు) వరకు ప్రతిపాదించిన కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ అలైన్‌మెంట్ మారింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు రైల్వే శాఖ ఈ మార్పులు చేసింది. ముఖ్యంగా కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పారిశ్రామిక కారిడార్ మీదుగా ఈ మార్గాన్ని తాజాగా సవరించారు. ఈ రైల్వే లైన్ దూరం 130.28 కి.మీ.గా నిర్ణయించారు. దీని అంచనా వ్యయం రూ. 2,784.11 కోట్లుగా రైల్వే శాఖ పేర్కొంది. ఈ ప్రాజెక్టుపై వచ్చే ఆదాయం 11 శాతం కంటే తక్కువగా ఉన్నందున భూసేకరణ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది.గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ లైన్ నిర్మాణ వ్యయాన్ని 100 శాతం కేంద్రమే



భరించాలని రైల్వే మంత్రికి లేఖ రాశారు. అయితే, తక్కువ %=నా=% కారణంగా రైల్వే శాఖ ఈ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వంపై పెట్టింది. ప్రాజెక్ట్ అలైన్‌మెంట్ మార్పు వల్ల దూరం, అంచనా వ్యయం రెండూ పెరిగాయి. ఇదివరకు 120 కి.మీ.గా ఉన్న దూరం ఇప్పుడు 130.28 కి.మీ.కి పెరిగింది. మొదట రూ. 2 వేల కోట్లుగా ఉన్న అంచనా వ్యయం ఇప్పుడు రూ. 2,784.11 కోట్లకు చేరింది. ఈ మార్పుల వల్ల పారిశ్రామిక కారిడార్‌కు దగ్గరగా ఉన్న తునికిమెట్లలో కొత్త రైల్వే స్టేషన్‌ను ప్రతిపాదించారు. కొడంగల్ కూడా కారిడార్‌కు దగ్గరగా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ వికారాబాద్, నారాయణపేట జిల్లాల అభివృద్ధికి తోడ్పడుతుంది. ఈ నెల చివరి నాటికి రైల్వే బోర్డుకు డీపీఆర్ సమర్పించనున్నారు.అలైన్‌మెంట్ మార్పుకు ముందు ప్రతిపాదించిన స్టేషన్లు పరిగి, కొడంగల్, హుస్నాబాద్, దౌల్తాబాద్, దమ్రుగూడ, నారాయణపేట, కున్సి కాగా.. అలైన్‌మెంట్ మార్పు తర్వాత ప్రతిపాదించిన పరిగి, కొడంగల్, మద్దూర్, బాలంపేట, అన్నసాగర్, నారాయణపేట, మక్తల్, తునికిమెట్ల స్టేషన్లను ప్రతిపాదించారు. ఈ కొత్త రైల్వే లైన్ హుబ్బళ్లి, గోవాకు దగ్గరి మార్గంగా మారనుంది. ప్రస్తుతం గోవాకు వెళ్లాలంటే జడ్చర్ల, కర్నూలు, గుంతకల్, బళ్లారి మీదుగా ప్రయాణించాల్సి వస్తుంది. ఈ కొత్త మార్గం అందుబాటులోకి వస్తే కృష్ణా, రాయచూర్, హుబ్బళ్లి మీదుగా గోవాకు వెళ్లవచ్చు, దీనివల్ల ప్రయాణ దూరం సుమారు 40 కి.మీ. వరకు తగ్గే అవకాశం ఉంది.

# తెలంగాణ మహిళలకు గుడ్‌న్యూస్.. దసరా కానుకగా వారందరి ఖాతాల్లోకి డబ్బులు

హైదరాబాద్: తెలంగాణలోని మహిళా సంఘాలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 4,079 స్వయం సహాయక సంఘాలకు రూ. 6.11 కోట్ల రివాల్వింగ్ ఫండ్ విడుదల చేసింది. ఒక్కో సంఘానికి రూ. 15 వేలు అందజేయనున్నారు. దసరాకు ముందే నిధులు ఖాతాల్లో జమ కానున్నాయి. అంతేకాకుండా, దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా 65 లక్షల మంది మహిళలకు 'ఇందిరమ్మ చీరలు' పంపిణీ చేయనుంది. ఈ కార్యక్రమం ఈ నెల 23న ప్రారంభమవుతుంది.తెలంగాణ సర్కార్ మహిళా సంఘాల సభ్యులకు గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని 4,079 మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రూ. 6.11 కోట్ల రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేసింది. ఈ ఫండ్ ద్వారా మహిళలు తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోవడానికి, ఆర్థికంగా బలోపేతం కావడానికి అవకాశం కలుగనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో సంఘానికి రూ. 15 వేల చొప్పున ఈ నిధులను కేటాయించారు.ఈ నిధుల వినియోగాన్ని పర్యవేక్షించే బాధ్యతను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా, మండల, గ్రామ సమాఖ్యలకు అప్పగించారు. ఈ పర్యవేక్షణ వల్ల నిధులు సక్రమంగా వినియోగంలోకి రానున్నాయి. స్వయం సహాయక సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయనున్నాయి. ఈ ఫండ్ మొత్తం 32 జిల్లాలకు చెందిన 4,079 స్వయం సహాయక సంఘాలకు అందనుంది. ఇందులో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలోని 397 సంఘాలకు అందనున్నాయి. మహబూబాబాద్ తర్వాత అత్యధిక నిధులు జోగులాంబ గద్వాల్ జిల్లాలోని మహిళా సంఘాలకు కేటాయించారు. మంచిర్యాలజిల్లాలో కేవలం 3 సంఘాలకు మాత్రమే ఈ ఆర్థిక సహాయం అందే అవకాశం ఉంది.ఈ నిధులు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలను ప్రోత్సహించడంతో పాటు, చిన్న వ్యాపారాలను ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి ఉపయోగపడతాయి. తద్వారా



స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుతుంది. దసరాకు ముందే ఈ నిధులు మహిళల ఖాతాల్లోకి జమ కానున్నాయి.దసరా,బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు 'ఇందిరమ్మ చీరలు' పంపిణీ చేయడానికి సిద్ధమైంది. ఈ నెల 23వ తేదీ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ చీరల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర మంత్రులు వివిధ జిల్లాల్లో లాంఛనంగా ప్రారంభిస్తారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మొత్తం 65 లక్షల మంది మహిళా సభ్యులకు ఒక్కొక్కరికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చీరల పంపిణీ సెప్టెంబర్ 21 నుండి 30 వరకు జరగనుంది. ఇప్పటికే 50 లక్షల చీరల తయారీ పూర్తయ్యింది. మరో 10 లక్షల చీరలు ప్రాసెసింగ్‌లో ఉన్నాయి. ఈ చీరల తయారీకి ఒక్కో చీరకు దాదాపు రూ. 800 ఖర్చు అయినట్టు అధికారులు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు 11 లక్షల మంది మహిళలు ఈ చీరలను అందుకోనున్నారు.

## ఆ నదిపై రబ్బర్ డ్యామ్.. రూ. 520 కోట్లతో, రాష్ట్రంలోనే తొలిసారిగా...!



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కామారెడ్డి జిల్లాలో మంజీరా నదిపై రాష్ట్రంలోనే మొట్టమొదటి రబ్బర్ డ్యామ్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. సుమారు రూ.520 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ డ్యామ్ ద్వారా 40 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నిజాంసాగర్ ఆయకట్టు రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.తెలంగాణ నీటిపారుదల చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి తెరలేపాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్రంలోనే తొలి రబ్బర్ డ్యామ్ నిర్మాణానికి సంబంధించి నీటిపారుదల శాఖ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఈ వినూత్న ప్రాజెక్టును కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మల్లూరు గ్రామ సమీపంలో మంజీరా నదిపై నిర్మించనున్నారు. నిజాంసాగర్ ఆనకట్టకు దాదాపు ఏడు కిలోమీటర్ల దిగువన ఈ డ్యామ్ నిర్మాణం చేపట్టనున్నారు.ఈ డ్యామ్ నిర్మాణానికి అంచనా వ్యయం సుమారు రూ.520 కోట్లు. ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం 40 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడం. ముఖ్యంగా నిజాంసాగర్ ప్రాజెక్టు కింద చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడంలో నిజాంసాగర్ డ్యామ్ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ కొత్త రబ్బర్ డ్యామ్ దీనితో పాటు నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. డ్యామ్ నుంచి 3.50 టీఎంసీల నీటిని పంప్ చేసేలా ప్రణాళికలు రూపొందించారు.

### రబ్బర్ డ్యామ్ అంటే ఏమిటి?

సాధారణ కాంక్రీట్ డ్యామ్‌లతో పోలిస్తే రబ్బర్ డ్యామ్‌లు చాలా భిన్నమైనవి. ఇవి నది లేదా జలమార్గం గుండా అడ్డుగా ఏర్పాటు చేయబడిన రబ్బర్ ట్యూబ్‌లు లేదా బెలూన్‌ల వంటి నిర్మాణాలతో ఉంటాయి. వీటిని అవసరాన్ని బట్టి గాలితో లేదా నీటితో నింపి ఉంచుతారు. వరదలు వచ్చినప్పుడు లేదా నీరు అవసరం లేనప్పుడు ఈ ట్యూబ్‌లలోని గాలిని లేదా నీటిని బయటకు పంపి డ్యామ్‌ను ఫ్లాట్‌గా మార్చవచ్చు. దీనివల్ల నీటి ప్రవాహానికి అడ్డు ఉండదు. ఈ సాంకేతికత జలనిల్వలను సమర్థవంతంగా నిర్వహించడంలో, వరద నియంత్రణలోనూ సహాయపడుతుంది.ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటీ సమావేశంలో చర్చకు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13 పనులకు సంబంధించిన ప్రతిపాదనలు కమిటీ ముందు ఉంచగా.. వాటిలో రబ్బర్ డ్యామ్ ప్రతిపాదన కూడా ఉంది. ఈ డ్యామ్ డిజైన్ల నాణ్యతను నిర్ధారించడానికి, వాటిని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (%జణూ%)తో పరిశీలన చేయించాలని కమిటీ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభిస్తే.. ఇది తెలంగాణలో నీటి పారుదల రంగంలో ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుంది. కొత్త సాంకేతికతలతో రాష్ట్రంలోని వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ప్రాజెక్టు ఒక ఉదాహరణగా నిలుస్తుంది.

## వాహనదారులకు బిగ్ అలర్ట్.. ఇకపై అవి తప్పనిసరి.. బైక్‌ల నుంచి కార్ల వరకూ..

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది, రహదారి ప్రమాదాల నివారణ కోసం వాహనాలకు రిఫ్లెక్టర్లు, రిఫ్లెక్టివ్ టేప్‌ల, రియర్ మార్కింగ్ ప్లేట్లు తప్పనిసరి చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రాత్రి వేళ ప్రమాదాలను తగ్గించడం కోసం ఈ నిర్ణయం తీసుకుంది. ఆటో రిక్షాలు మొదలుకొని, బైక్‌లు, కార్లు అన్ని రకాల వాహనాలకు వీటిని తప్పనిసరి చేసింది. ప్రజలు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసింది.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాత్రి వేళల్లోనూ వాహనాలు స్పష్టంగా కనిపించేలా, వాహనాలకు రిఫ్లెక్టర్లు, రిఫ్లెక్టివ్ టేప్‌లు , రియర్ మార్కింగ్ ప్లేట్ల ఏర్పాటు తప్పనిసరి చేసింది. రహదారి భద్రతపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా.. ఈ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ రవాణాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిర్ణయం ద్విచక్రవాహనాలు, ఈ- రిక్షా, ఈ - కార్టుల వంటి త్రిచక్ర వాహనాలు, బస్సులు, ట్రాక్టర్లు, మోటార్ క్యాబ్స్, ఆటో రిక్షాలు, నిర్మాణరంగ వాహనాలు, గూడ్స్ వాహనాలతో సహా అన్ని రకాల వాహనాలకు వర్తిస్తుందని తెలంగాణ రవాణా శాఖ స్పష్టం చేసింది.రాత్రి వేళల్లో వాహనాలు సరిగా కనిపించని కారణంగా, అలాగే రోడ్డు పక్కన భారీ వాహనాలను నిలిపి ఉంచడం మూలంగా రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ సమస్యకు పరిష్కార మార్గంగా రిఫ్లెక్టర్లు, రిఫ్లెక్టివ్ టేప్‌లను తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వీటిని వాహనాల వెనుక భాగంలో, పక్కన అమర్చడం ద్వారా, రాత్రి వేళ రోడ్డుపై వెనుక వచ్చేవారికి వాహనాలు కనిపిస్తాయని.. ఫలితంగా రహదారి ప్రమాదాలు తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు.

## ఏపీ ఉపాధి హామీ కూలీలకు కొత్త రూల్.. ప్రతిరోజూ ఇలా చేయాల్సిందే, లేకపోతే డబ్బులు కూడా ఇవ్వరు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్రం ఈకేవైసీ విధానాన్ని ప్రవేశపెడుతోంది. అక్టోబరు 1 నుంచి కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. కూలీల ఆధార్‌ను అనుసంధానం చేయడం ద్వారా ఒకరి బదులు మరొకరు పనికి రాకుండా నిరోధించవచ్చు. దీని ద్వారా నిజమైన శ్రామికులకు డబ్బులు అందుతాయని, అవినీతి తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో దొంగ మస్టర్ల వ్యవహారాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ కూలీలకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉపాధి హామీ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్రం కొత్త విధానాన్ని తీసుకొస్తోంది. ఇకపై ఉపాధి హామీ కూలీల ఈకేవైసీ తీసుకుని, ఆధార్‌తో అనుసంధానం చేస్తారు. దీనివల్ల ఒకరి బదులు మరొకరు హాజరైతే యాప్ అనుమతించదు.. అప్పుడు పని చేయలేరు, డబ్బులు ఇవ్వరు. అక్టోబరు 1 నుంచి ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. మొదటగా ఒక్కో రాష్ట్రంలో రెండు జిల్లాలను ఎంపిక చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ఈ విధానం అమలు కానుంది.ఉపాధి హామీ పథకంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. జాబ్ కార్డు ఒకరి పేరు మీద ఉంటే, పనికి మరొకరు వస్తున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి ఈకేవైసీ విధానం ఉపయోగపడుతుంది. ఈ విధానం ద్వారా పనికి వచ్చే వ్యక్తి ఆధార్ నంబర్ ను నమోదు చేస్తారు. దీంతో వేరే వాళ్లు పనికి రాకుండా అడ్డుకోవచ్చు. రాష్ట్రంలో దాదాపు 70.73 లక్షల జాబ్ కార్డులు జారీ చేశారు. అయితే చాలామంది జాబ్ కార్డు ఉన్నవాళ్లు ఉపాధి పనులకు రావట్లేదు. వారి బదులు వేరే వాళ్లు వస్తున్నారు. వీరు హాజరు వేయించుకుని వెళ్లిపోతున్నారు. డబ్బులు మాత్రం జాబ్ కార్డు ఉన్న వ్యక్తి ఖాతాలో జమ అవుతున్నాయి. ఆ డబ్బులను క్షేత్రస్థాయి సిబ్బంది, శ్రామికులు పంచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఏపీలో కూడా గతంలో దొంగ మస్టర్ల వ్యవహారం బాగా జరిగింది. అందుకే కేంద్రం ఈ కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. ఈ కొత్త విధానం వల్ల ఉపాధి హామీ పథకంలో అవినీతి తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. నిజమైన శ్రామికులకు డబ్బులు అందుతాయని ఆశిస్తోంది. ఈ కేవైసీ విధానాన్ని తీసుకొస్తే ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు



అవకాశమే ఉండదు అంటున్నారు. వాస్తవానికి ప్రభుత్వం యాప్ విధానం తీసుకొచ్చి రెండు పూటలా ఫోటోను అప్‌లోడ్ చేయాలని నిర్ణయించింది.. తాజాగా ఇప్పుడు ఈకేవైసీ విధానాన్ని తీసుకొచ్చింది. వచ్చే నెల నుంచ ఈ విధానం అందుబాటులోకి రానుంది.

## ఏపీలో రేషన్‌కార్డులు ఉన్నవారికి బంపరాఫర్.. ఇకపై వాట్సాప్‌లో కూడా, చాలా సింపుల్




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల కోసం సరికొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తెచ్చింది. వీటి ద్వారా రేషన్ సరుకులు మరింత సులభంగా, పారదర్శకంగా పొందవచ్చు. కార్డుల్లో తప్పులుంటే మనమిత్ర వాట్సాప్ ద్వారా సరిచేసుకోవచ్చు. అంతేకాదు, కొత్త ఈ-పోస్ యంత్రాలు రావడంతో రేషన్ పంపిణీ మరింత సులువు కానుంది. ఈ కార్డులు, యంత్రాలతో రేషన్ పంపిణీలో ఎలాంటి మార్పులు రానున్నాయో తెలుసుకోవాలంటే పూర్తి వివరాలు చదవండి!ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల కోసం కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ కార్డుల ద్వారా రేషన్ సరుకులు మరింత సులభంగా, పారదర్శకంగా పొందవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రేషన్ కార్డుల్ని పంపిణీ చేస్తుండగా.. కొన్ని కార్డుల్లో తప్పులు ఉన్నాయి. అయితే రేషన్ కార్డుల్లో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి కూడా అవకాశం ఉంది. గ్రామ/వార్డు సచివాలయాల్లో ఈ తప్పుల్ని సరిచేసుకోవచ్చని తెలిపారు. అయితే ఈ నెల సెప్టెంబర్ 15 నుంచి మనమిత్ర వాట్సాప్ ద్వారా కూడా మార్పులు చేసుకోవచ్చు. ఈ మేరకు రేషన్ కార్డుల్లో తప్పులు సవరించిన వారికి కొత్త కార్డులు ముద్రించి ఇస్తారు. ఆధార్, ఈ-కేవైసీ వివరాలతో కొత్త రేషన్ కార్డులు ముద్రించారు. నవంబర్ 1 తర్వాత కొత్త కార్డు కావాలంటే రూ.35 నుంచి రూ.50 మధ్య రుసుము చెల్లిస్తే ఇంటికే పంపిణీ చేస్తారు.ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు ఏటీఎం కార్డుల్లా ఉంటాయి. వీటిపై క్యూఆర్ కోడ్ ఉంటుంది.. దీని ద్వారా రేషన్ పంపిణీ పారదర్శకంగా జరుగుతుంది. కార్డుపై లబ్ధిదారుడి వివరాలు ఉంటాయి. కార్డు ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం ఉంటుంది. లబ్ధిదారుడి ఫొటో, చౌక దుకాణం నంబర్ కూడా ఉంటాయి. మరోవైపు కుటుంబ సభ్యుల వివరాలు ఉంటాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే కుటుంబ వివరాలు తెలుస్తాయి. ఫొటోలు, అడ్రస్, డిపో ఐడీ కూడా వెంటనే తెలుస్తాయి. దీని ద్వారా రేషన్ పంపిణీ మరింత పారదర్శకంగా జరుగుతుంది.రేషన్ డిపోలలో వాడుతున్న ఈ-పోస్ యంత్రాలు కొత్తగా వచ్చాయి. ఇంతకుముందున్న ఈ-పోస్ యంత్రాల్లో చాలా సమస్యలు ఉండేవి. కీప్యాడ్ సరిగ్గా పనిచేసేది కాదు. సర్వర్ డౌన్ అయ్యేది. ఛార్జింగ్ కూడా నిలబడేది కాదు. దీనివల్ల రేషన్ సరుకులు ఇవ్వడానికి చాలా కష్టంగా ఉండేది. కొత్త యంత్రాలు టచ్‌స్క్రీన్, వైఫై, బ్లూటూత్ సదుపాయాలతో వస్తున్నాయి. కొత్త ఈ-పోస్ యంత్రాలు చాలా లేటెస్ట్‌గా ఉన్నాయి.. వాటికి టచ్‌స్క్రీన్ ఉంటుంది. వైఫై ద్వారా ఇంటర్నెట్‌కు కనెక్ట్ అవ్వొచ్చు. బ్లూటూత్ కూడా ఉంటుంది. దీనివల్ల యంత్రాలు వేగంగా, సులువుగా పనిచేస్తాయి. ప్రజలకు సరుకులు త్వరగా అందుతాయి.కొత్త ఈ-పోస్ యంత్రాలతో రేషన్ పంపిణీ మరింత సులభం అవుతుంది. లబ్ధిదారులు ఇకపై సులభంగా సరుకులు పొందవచ్చు. స్మార్ట్ రేషన్ కార్డు స్వైప్ చేయగానే వివరాలు తెలుస్తాయి. వేలిముద్ర పడకపోతే ఐరిస్ స్కానింగ్ ద్వారా గుర్తిస్తారు. జీపీఆర్ఎస్ ద్వారా లావాదేవీలు వెంటనే రికార్డ్ అవుతాయి. జీపీఆర్ఎస్ ఉండటం వల్ల లావాదేవీలు వెంటనే రికార్డు అవుతాయి. ఏపీ ప్రభుత్వం రేషన్ పంపిణీ మరింత వేగవంతంగా, పారదర్శకంగా ఉండేందుకు డిజిటల్ టెక్నాలజీని తీసుకొచ్చింది.

## సుప్రీం కోర్టులో ఇంట్రెస్టింగ్ సీన్.. తెలుగులో మాట్లాడిన జడ్జి, కాకినాడ జంట విడాకుల కేసులో!

అమరావతి : సుప్రీంకోర్టులో కాకినాడకు చెందిన దంపతుల విడాకుల కేసు విచారణ సందర్భంగా జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి తెలుగులో మాట్లాడారు. ఇరువురి మధ్య రాజీ కుదరకపోవడంతో విడాకులు మంజూరు చేశారు. కుమారుడి పేరు మీద రూ.45 లక్షలు డిపాజిట్ చేయాలని ఆదేశించారు. గతంలోనూ జస్టిస్ ఎన్వీ రమణ తెలుగులో మాట్లాడి రాజీకి ప్రయత్నించగా, ఇప్పుడు జస్టిస్ భట్టి కూడా అదే తరహాలో వ్యవహరించడం విశేషం.సుప్రీం కోర్టులో తెలుగు మాటలు వినిపించాయి.. అది కూడా కాకినాడకు చెందిన ఓ జంట విడాకుల పిటిషన్‌లో కావడం ఆసక్తికరంగా మారింది. కాకినాడకు చెందిన భార్యాభర్తల విడాకుల కేసును జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి, జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లాల ధర్మాసనం విచారణ చేసింది. ఈ సందర్భంగా జస్టిస్ భట్టి కోర్టుకు వచ్చిన ఆ దంపతులతో తెలుగులో మాట్లాడారు. వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరిందని.. విడిపోవడానికి తాను సిద్ధమని భార్య చెప్పడంతో కోర్టు విడాకులు మంజూరు చేసింది.భార్యాభర్తల మధ్య వివాదం పరిష్కారం కావడాన్ని తాము విజయంగా భావించడంలేదని విడాకులు మంజూరు చేసిన సందర్భంగా న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. ఇలాంటి ఉత్తర్వులిచ్చే సమయంలో తమకు కూడా ఎంతో బాధ ఉంటుందని.. ఇద్దరి మధ్య రాజీ కుదిరి ఉంటే ఆనందించేవాళ్లమన్నారు. ఇదే జీవితం కాబట్టి తప్పదు.. ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయన్నారు. తెలుగులో మాట్లాడిన జస్టిస్ భట్టి అసలు పేరు సరసా వెంకట నారాయణ భట్టి.. తెలుగు వారు



కావడంతో వారితో తెలుగులో మాట్లాడారు. ఆయనది చిత్తూరు జిల్లా మదనపల్లి.. ఆయన గతంలో ఏపీ హైకోర్టులో కూడా న్యాయమూర్తిగా పనిచేశారు.జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి శుక్రవారం కోర్టులో ఈ కేసును విచారణ సందర్భంగా మధుసూదనరావును, అతని భార్యను తెలుగులో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెటిల్మెంట్, డబ్బు గురించి ప్రశ్నలు వేశారు. భార్య కెనడాలో ఉంటూ కూడా వీడియో ద్వారా కోర్టుకు హాజరయ్యారు. జస్టిస్ భట్టి మధుసూదనరావును మీరు ఏం చేస్తారు అని అడిగారు. సెటిల్మెంట్ మొత్తం ఎంత? ఆ డబ్బు అంతా ఇచ్చేశారా? ఇప్పుడు ఆ డబ్బు ఎక్కడ ఉంది? అని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఇండియాలో తల్లులకు తమ పిల్లలను ఎలా చూసుకోవాలో బాగా తెలుసు అన్నారు జస్టిస్ భట్టి. . కెనడాలో కేసులను యాంత్రికంగా చూస్తారని.. కానీ తాము మాత్రం మనసు పెట్టి నిర్ణయం తీసుకుంటామన్నారు. భార్యాభర్తలు విడాకులకు అంగీకరించడంతో కోర్టు విడాకులు మంజూరు చేసింది. సెటిల్‌మెంట్ కింద భర్త డిపాజిట్ చేసిన రూ.45 లక్షలను కొడుకు పేరు మీద జాయింట్ అకౌంట్లో వేయాలని ఆదేశించింది. భర్త డిపాజిట్ చేసిన డబ్బును కొడుకు అవసరాల కోసమే వాడాలని కోర్టు తెలిపింది. మధుసూదన్‌రావు పాస్‌పోర్టును తిరిగి ఇవ్వాలని, లుక్ అవుట్ నోటీసును రద్దు చేయాలని కోర్టు ఆదేశించింది.కాకినాడకు చెందిన ఉడా మధుసూదనరావు కెనడాలో ఉంటుండగా.. అతడిపై 2022లో భార్య వరకట్నం కేసు పెట్టింది. దీనిపై పోలీసులు విచారణ చేసి కోర్టులో ఛార్జిషీట్ వేశారు. మధుసూదనరావుపై లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. ఆయన 2024 ఫిబ్రవరి 16న ఆయన భారత్‌కు రాగానే పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది. ఆయన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించారు.. పాస్‌పోర్టు తిరిగి ఇవ్వాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు.. కానీ హైకోర్టు నిరాకరించింది. మూడు నెలల్లో విచారణ పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. దీనిపై మధుసూదనరావు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. చివరకు ఇద్దరూ రాజీకి ఒప్పుకున్నారు. భర్త కుమారుడి కోసం రూ.45 లక్షలు ఇవ్వడానికి అంగీకరించారు.. సుప్రీం కోర్టు విడాకులు మంజూరు చేసింది. అయితే గతంలో జస్టిస్ ఎన్వీ రమణ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నప్పుడు గుంటూరు జిల్లాకు చెందిన దంపతులతో తెలుగులో మాట్లాడి రాజీ కుదిర్చే ప్రయత్నం చేశారు. ఇప్పుడు జస్టిస్ భట్టి కూడా అదే విధంగా తెలుగులో మాట్లాడారు.

# ప్రియుడి కోసం 2ఏళ్ళ బిడ్డను చంపేందుకు నీకు మనసెలా వచ్చింది.. నీదొక బ్రతుకేనా!

హైదరాబాద్: ఆడవాళ్లు ఆడతనాన్ని మర్చిపోతున్నారు. రాక్షసులుగా మారుతున్నారు. వివాహేతర సంబంధాలు పెట్టుకుని భర్తలను, చివరికి పిల్లలను కూడా హత మారుస్తున్నారు. తాజాగా అటువంటి ఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. ప్రియుడు కోసం కడుపున పుట్టిన రెండేళ్ల పాపను కర్కశంగా కడతేర్చింది ఓ ఇల్లాలు. గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని పాతిపెట్టి ప్రియుడితో పారిపోయింది. వివరాలలోకి వెళితే మెదక్ జిల్లా శివ్వంపేట మండలం శభాష్ పల్లి కి చెందిన బొట్టు మమతకు, బంటు భాస్కర్ దంపతులకు ఇద్దరు సంతానం. ఒక కొడుకు, కూతురు. అయితే మమతకు తన తల్లిగారి గ్రామమైన శభాష్ పల్లి గ్రామానికి చెందిన షేక్ ఫయాజ్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. అయితే మే నెల నుంచి మమత ఆమెతోపాటు కుమార్తె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు మమత గుంటూరులో ఉందని గుర్తించి మమతను, ఆమె ప్రియుడిని అదుపులోకి తీసుకున్నారు. రెండేళ్ల కుమార్తె గురించి మమతను విచారణ చేసిన పోలీసులకు షాకింగ్ విషయం వెలుగులోకి



వచ్చింది. తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని, గుంటూరు జిల్లా నరసరావుపేట నుండి శభాష్ పల్లికి వచ్చి శభాష్ పల్లి శివారులోనే పాపని చంపి పాతి పెట్టి, మళ్ళీ తిరిగి నరసరావుపేటకు వెళ్ళిపోయారు. ఇక ఈ విషయం మమత, ఆమె ప్రియుడు ఇద్దరు పోలీసులు ముందు ఒప్పుకున్నారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చిన్నారి శవాన్ని బయటకు తీశారు. తహసిల్దార్ తో పాటు డాక్టర్ల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. అయితే గతంలో కూడా మమత ప్రియుడితో పారిపోవడంతో ఆమె ప్రవర్తన పైన భర్త అభ్యంతరం వ్యక్తం చేసి ఆమెతో కలిసి జీవించడానికి నిరాకరించాడు. భర్త నిరాకరించిన మమత తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఈ క్రమంలో ఐదేళ్ల కొడుకును తల్లిదండ్రుల దగ్గర వదిలేసి, మళ్లీ ప్రియుడితో పారిపోయింది. రెండేళ్ల కుమార్తె అడ్డుగా ఉందని అత్యంత కర్కశంగా చంపి ప్రియుడితో పరార్ అయింది ఈ కర్కశ తల్లి. వీరిని అరెస్ట్ చేసిన పోలీసులు నేడు వీరిని కోర్టులో హాజరు పరిచారు.

## శ్మశానంలో వ్యభిచారం దందా.. వాట్ అన్ ఐడియా మేడం !



హైదరాబాద్: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు రోజురోజుకీ మరింత రెచ్చిపోతున్నారు. ఎప్పటికప్పుడు కొత్త దారులను వెతుక్కుంటూ తమ దందాని కొనసాగిస్తున్నారు. అయితే వ్యభిచారం నిర్వహించేందుకు ఓ మహిళ పన్నిన పన్నాగం సభ్యసమాజాన్ని సైతం షాక్ కి గురి చేస్తోంది. ఏకంగా శ్మశాన వాటికను తమ అడ్డాగా మార్చుకొని గుట్టు చప్పుడు కాకుండా వ్యాపారం సాగిస్తోంది. ఈ వ్యవహారాన్ని పసిగట్టిన పోలీసులు అకస్మాత్తుగా దాడి చేసి వారి బండారాన్ని బయటపెట్టారు. ఈ దారుణ ఘటన హైదరాబాద్ నడిబొడ్డులోని బేగంపేట ఏరియాలో చోటు చేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని బేగంపేటలో శ్మశాన వాటికను వ్యభిచారం నిర్వహించేందు అడ్డాగా మార్చింది ఓ మహిళ. శ్యామ్ లాల్ బిల్డింగ్స్ సమీపంలో ఉన్న ఈ శ్మశాన వాటికలోని ఒక గదిని వ్యభిచార గృహంగా మార్చి, గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తుంది. ఈ అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న మహిళ పేరు మాధవి. ఆమె యువతులను తీసుకువచ్చి, విటులను ఆహ్వానించి ఈ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈ విషయంపై పక్కా సమాచారం అందుకున్న బేగంపేట పోలీసులు శ్మశాన వాటికపై దాడి చేశారు. ఈ దాడిలో మాధవితో పాటు ఒక యువతిని.. విటుడిగా వచ్చిన ఒక సివిల్ కాంట్రాక్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అనైతిక కార్యకలాపాలు ఎప్పటి నుంచి జరుగుతున్నాయి, దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇక ఈ ఘటన సమాజంలో నైతిక విలువల పతనాన్ని సూచిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. శ్మశాన వాటికను ఇలాంటి అసాంఘిక ఈ రకమైన నేరాలను అరికట్టడానికి పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ప్రదేశాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారకుండా నిఘా పెంచాల్సిన అవసరం ఉందని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. మన దేశంలో వ్యభిచారం నేరం కానప్పటికీ, వ్యభిచార గృహాలను నిర్వహించడం.. ఒక సమూహంగా వ్యభిచారం చేయడం, వ్యభిచారం కోసం ఒకరిని ప్రేరేపించడం వంటివి చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది.

## భారత్ పై సుంకాలు విధించి గొడవ తెచ్చుకున్నా..! అంగీకరించిన ట్రంప్..!

న్యూఢిల్లీ :రష్యా చమురు కొనుగోలు చేస్తున్నామనే కారణంతో మన దేశంపై సుంకాల మోత మోగించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దీని వల్ల తలెత్తిన పరిణామాలపై ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో తన కంటే యూరప్ దేశాలకే ఎక్కువ బెంగ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. భారత్ పై సుంకాల విధింపు పెద్ద విషయమేనని ట్రంప్ అంగీకరించారు. దీనివల్ల తలెత్తుతున్న పరిణామాలపై ఆయన ఫాక్స్ న్యూస్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు కీలక విషయాలు వెల్లడించారు..రష్యా చమురును కొనుగోలు చేస్తూ ఆ దేశానికి అతిపెద్ద కస్టమర్ గా మారిన భారత్ పై సుంకాల విధింపు చిన్న విషయమేమీ కాదని డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇది తమ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైందన్నారు. పుతిన్ ను ఇరుకునపెట్టడం అంటే ఏంటనే ప్రశ్నకు సమాధానంగా ట్రంప్ ఈ విషయాలు వెల్లడించారు. తాను ఇప్పటికే భారత్ పై సుంకాలు విధించేశానని, ఆ మాటకొస్తే తాను వారికి చాలా



చేశానని చెప్పుకొచ్చారు. ఇది (భారత్ రష్యా చమురు కొనడం) తన కంటే యూరప్ కే పెద్ద సమస్య అని అన్నారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి తన పదవీకాలంలో తాను ఎన్నో యుద్ధాలు ఆపినట్లు ట్రంప్ మరోసారి చెప్పుకొచ్చారు. తాను ఇప్పటిపరకూ ఏడు యుద్ధాలను ఆపినట్లు తెలిపారు. పాకిస్తాన్, భారతదేశంతో సహా చాలా యుద్ధాలను తాను పరిష్కరించినట్లు చెప్పుకొచ్చారు. ఇందులో కొన్ని పెద్దవి, కొన్ని పరిష్కరించలేనివి కూడా ఉన్నాయన్నారు. ఇలాంటిదే కాంగో-రువాండా యుద్ధాన్ని తాను పరిష్కరించినట్లు తెలిపారు. ఇది 31 సంవత్సరాలుగా కొనసాగుతోందన్నారు. లక్షలాది మంది మరణించారన్నారు. పరిష్కరించలేని యుద్ధాలను నేను పరిష్కరిస్తానంటూ ట్రంప్ తనకు తానే కితాబిచ్చుకున్నారు. రష్యా చమురు కొనుగోలు చేస్తుందనే కారణంతో భారత్ పై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించారు. ఇందులో 25శాతం సుంకం కాగా మరో 25 శాతం పెనాల్టీగా అభివర్ణించారు. ఈ సుంకాలు ఇప్పటికే అమలులోకి వచ్చాయి. దీంతో భారత్ తమ ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి జీఎస్టీ రేట్లు తగ్గించింది. దేశీయ ఉత్పత్తిని పెంచడంతో పాటు ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ సుంకాల ప్రభావం పడకుండా చేయాల్సిందంతా చేస్తోంది.


## ఈ వ్యాపారం మాకొద్దు - పట్టు వీడని లిక్కర్ వ్యాపారులు, ఇక నెక్ట్స్..!

అమరావతి :ఏపీలో ఎక్సైజ్ అధికారుల ప్రయత్నాలు ఫలించటం లేదు. కొత్త బార్ పాలసీకి వ్యాపారుల నుంచి స్పందన లేకపోవటం సమస్యగా మారుతోంది. గత నెలలోనే బార్ల కోసం టెండర్లు దాఖలు చేయగా సగం బార్లకే దరఖాస్తులు వచ్చాయి. దీంతో, మిగిలిన సగం బార్లకు తిరిగి నోటిఫికేషన్ ఇచ్చారు. అయినా, పరిస్థితిలో మార్పు రాలేదు. ఎక్సైజ్ అధికారులు ప్రయత్నాలకు ఫలితం లేకపోవటం తో మరోసారి టెండర్ల గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీలో బార్ పాలసీకి స్పందన లేకపోవటం ఎక్సైజ్ అధికారులకు సమస్యగా మారుతోంది. రాష్ట్రం లోని 428 బార్లకు రీనోటిఫికేషన్ జారీచేయగా పది రోజుల సమయంలో 11 బార్లకే నాలుగు చొప్పున దరఖాస్తులు అందాయి. ఇంకా 417 బార్లకు దరఖాస్తులు రావాల్సి ఉంది. షెడ్యూలు ప్రకారం ఆదివారంతో దరఖాస్తుల గడువు ముగుస్తోంది. సోమవారం లాటరీ నిర్వహించి లైసెన్సీలను ఎంపిక చేయాల్సి ఉంది. అయితే ఇంకా 97 శాతం బార్లకు దరఖాస్తులు రాకపోవడంతో ఈ నెల 17 వరకు గడువు పొడిగిస్తూ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడతలో మొత్తం 840 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వగా రెండుసార్లు గడువు పొడిగించిన తర్వాత 412 బార్లకు దరఖాస్తులు వచ్చాయి. దీంతో, మిగిలిన 428 బార్లకు ఈ నెల 3న రెండో విడత నోటిఫికేషన్ జారీ చేశారు. దరఖాస్తుల సమర్పణకు గతంలో ఇచ్చిన దానికంటే రెట్టింపు సమయం ఇచ్చారు. అయినా పది రోజుల్లో కేవలం 11 బార్లకే దరఖాస్తులు అందాయు. దీంతో, వచ్చిన దరఖాస్తులకు 18న లాటరీ నిర్వహణ కు అధికారులు నిర్ణయించారు. వరుసగా బ్యాంకులకు సెలవులు, వర్షాల కారణంగా ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. మిగిలిన నాలుగు రోజుల సమయంలో దరఖాస్తులు ఏ స్థాయిలో వస్తాయనేది కీలకంగా మారుతోంది. తాజాగా ఎక్సైజ్ డైరెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఇప్పుడు బార్లకు టెండర్ల వ్యవహారం పైన ప్రభుత్వం సమాచారం సేకరిస్తోంది. ఈ సారి పొడిగించిన



తేదీకి ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాకపోతే.. ఎక్సైజ్ శాఖ వద్ద ఉన్న ప్రత్యామ్నాయ మార్గం ఏంటనేది కీలకంగా మారుతోంది. 17వ తేదీ వరకు వచ్చే దరఖాస్తుల ఆధారంగా ఎక్సైజ్ శాఖ తదుపరి నిర్ణయం తీసుకోనుంది.

## పసిఫిక్ మహాసముద్రం తీరంలో పెను భూకంపం



న్యూఢిల్లీ :రష్యాలో భారీ భూకంపం సంభవించింది. అంచనాలకు అందని విధంగా భూమి ప్రకోపించింది. ఆ దేశాన్ని వణికించింది. అత్యంత శక్తిమంతమైన భూకంపం ఇది. దీని ప్రభావం జపాన్ పైనా పడిందంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కొద్దిరోజుల కిందటే 8.8 తీవత్రతో సంభవించిన భూకంపంతో ఊగిపోయింది రష్యా. సునామీకీ కారణమైంది. జపాన్, అమెరికా, ఫిలిప్పీన్స్ సహా పలు పసిఫిక్ తీర ప్రాంత దేశాలు భయంకపితులయ్యాయి. ఇప్పుడు తాజాగా అలాంటి పరిస్థితే ఏర్పడింది. రష్యా తీర ప్రాంతం కమ్‌చట్కాలో శనివారం 7.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీని తీవ్రత నేపథ్యంలో సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఆ తర్వాత దీన్ని ఉపసంహరించుకుంది పసిఫిక్ సునామీ వార్నింగ్ సెంటర్. అయినప్పటికీ సముద్రం అల్లకల్లోలంగా మారడం వల్ల తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బీచ్ లను తక్షణమే ఖాళీ చేయాలని సూచించింది. కమ్‌చట్కా రీజియన్ రాజధాని పెట్రోపావ్లోవ్స్క్ నగరానికి తూర్పున 111 కిలోమీటర్ల దూరంలో గల ప్రాంతాన్ని భూకంప కేంద్రంగా గుర్తించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియాలాజికల్ సర్వే తెలిపింది. పసిఫిక్ మహా సముద్రానికి ఆనుకుని ఉంటుందీ ప్రాంతం. ఉపరితలం నుంచి 39.5 కిలోమీటర్ల లోతున టెక్టానిక్ ప్లేట్స్ లల్లో సంభవించిన పెను కదలికల వల్ల ఈ భూకంపం సంభవించినట్లు పేర్కొంది. మొదట 7.5 తీవ్రతగా రికార్డు చేసినప్పటికీ, తర్వాత దానిని 7.1కి తగ్గించింది. పర్యాటకుల తాకిడి అధికంగా ఉండే రీజియన్ ఇది. క్రియాశీలక అగ్నిపర్వతాలకు పెట్టింది పేరు. 20 నుంచి 25 వేల వరకు ప్రజలు నివసిస్తుంటారిక్కడ. డిస్ప్యూటెడ్ ఐలండ్స్ లల్లో ఇదీ ఒకటి. రష్యా, జపాన్ దీన్ని తమదిగా చెప్పుకొంటోన్నాయి. రష్యా సఖాలిన్ ప్రావిన్స్ ప్రభుత్వం తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. తాజాగా భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని క్రెమ్లిన్ ప్రకటించింది. భూకంప తీవ్రత నేపథ్యంలో స్థానిక అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. లోతుగా సంభవించే భూకంపాల కంటే తక్కువ లోతు అంటే షాలో భూకంపాలు మరింత ప్రమాదకరమైనవిగా భావిస్తుంటారు. దీనికి కారణం.. లోతు తక్కువగా ఉండటం వల్ల భూకంపాల నుండి వచ్చే తరంగాలు భూమి ఉపరితలానికి వేగంగా చేరుకోవడమే. దీనివల్ల భూమి తీవ్రంగా కంపిస్తుంది. అలాంటప్పుడే కట్టడాలకు గణనీయంగా నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఫలితంగా ప్రాణనష్టం సంభవిస్తుంటుంది. ఇప్పుడక్కడ ఏర్పడింది కూడా ఇలాంటిదే.

## పాలస్తీనాకు భారత్ సహా 142 దేశాల అండ..! ఐరాసలో ఒంటరైన అమెరికా, ఇజ్రాయెల్..!

అమరావతి : దశాబ్దాల నాటి పాలస్తీనా-ఇజ్రాయెల్ సమస్యకు పరిష్కారంగా రెండు దశాల గుర్తింపు పరిష్కారాన్ని సూచిస్తూ ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానానికి మెజార్టీ దేశాలు అండగా నిలిచాయి. పాలస్తీనా నిత్య రావణకాష్టంగా మారడం, గాజాలో మానవతా సంక్షోభం కొనసాగుతుండటం వంటి పరిణామాల నేపథ్యంలో ఫ్రాన్స్ ఈ పరిష్కారాన్ని సూచిస్తూ ఐరాసలో ఓ తీర్మానం ప్రవేశపెట్టింది. దీనికి భారత్ సహా 142 దేశాలు మద్దతు పలికాయి. పాలస్తీనా సమస్యకు శాంతియుత పరిష్కారం చేయాలని, పాలస్తీనాతో పాటు ఇజ్రాయెల్ ను రెండు ప్రత్యేక దేశాలుగా గుర్తించాలని, దురాక్రమణలకు, యుద్ధానికి ముగింపు పలకాలని కోరుతూ ఫ్రాన్స్ ఐరాసలో ఈ తీర్మానం ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి మద్దతుగా 142 దేశాలు ఓటేశాయి. అమెరికా, ఇజ్రాయెల్, అర్జెంటీనా, హంగరీ సహా 10 దేశాలు మాత్రం వ్యతిరేకంగా ఓటేశాయి. మరో 12 దేశాలు ఏ అభిప్రాయం చెప్పకుండా తటస్థంగా ఉండిపోయాయి. న్యూయార్క్ డిక్లరేషన్ పేరుతో ఫ్రాన్స్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానం



ప్రతుల్ని జూలైలోనే ఐరాస హెడ్ క్వార్టర్స్ లో జరిగిన ఓ అంతర్జాతీయ సదస్సులో అన్ని దేశాలకు అందించారు. ఇందులో వివిధ దేశాల నాయకులు గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఇజ్రాయెల్-పాలస్తీనా సమస్యకు శాంతియుత పరిష్కారం చూపేందుకు రెండు దేశాల విధానం అమలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అలాగే ఇజ్రాయెల్ సార్వభౌమ పాలస్తీనాకు అంగీకరించాలని సూచించారు. అలాగే ఇజ్రాయెల్ పాలస్తీనా ప్రజలపై హింసను ఆపాలని, తూర్పుజెరూసలెం సహా ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో సెటిల్మెంట్లు, ఆక్రమణలు నిరోధించాలని కోరారు. పాలస్తీనా ప్రజల జీవించే హక్కుకు మద్దతు ఇస్తున్నట్లు ఈ తీర్మానం పేర్కొంది. ఈ ప్రాంతంలో ప్రజల ప్రాణాలు కాపాడేందుకు, అంతర్జాతీయంగా ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలు నెలకొల్పేందుకు, పశ్చిమాసియా సంక్షోభానికి ముగింపు పలికేందుకు ప్రయత్నించాలని ఇందులో కోరారు. ఈ ప్రయత్నంలో విఫలమైతే సంక్షోభం మరింత తీవ్రమవుతుందని, ఈ ప్రాంతంలో శాంతి నెలకొనడం కష్టమని హెచ్చరించారు. గాజా పాలస్తీనాలో భాగమని, అది వెస్ట్ బ్యాంక్ తో కలిసే ఉండాలని సూచించారు. అక్కడ ఎలాంటి అక్రమణలు చేయరాదని, ప్రజల్ని తరలించరాదని సూచించారు.

## ఏపీ రాజకీయాల్లో సంచలనం.. వైసీపీ కీలక నేతతో షర్మిల సమావేశం

అమరావతి :సాధారణంగా రాజకీయాల్లో కనిపించని ఓ అరుదైన దృశ్యం విజయవాడలో ఆవిష్కృతమైంది. ఎప్పుడూ విమర్శలు, ప్రతివిమర్శలతో కత్తులు దూసుకునే రాజకీయ నేతల మధ్య ఆప్యాయత, గౌరవం ఇంకా మిగిలి ఉన్నాయని రుజువు చేస్తూ వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఒకే వేదికపై ఎంతో హుందాగా వ్యవహరించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరైన ఈ ఇద్దరు ప్రముఖులు, రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి వ్యక్తిగత మర్యాదలను ప్రదర్శించారు. సమావేశానికి షర్మిల వేదికపైకి రాగానే, అప్పటికే కూర్చున్న బొత్స సత్యనారాయణ వెంటనే గౌరవ సూచకంగా లేచి నిలబడ్డారు. అంతేకాకుండా, "రా అమ్మా.. ఇక్కడ కూర్చో" అంటూ ఆమెను ఆప్యాయంగా ఆహ్వానించారు. బొత్స చూపిన గౌరవానికి అంతే మర్యాదగా స్పందించిన షర్మిల, ఆయన పక్కనే కూర్చుని కాసేపు ముచ్చటించారు. సమావేశం ముగిసిన తర్వాత అక్కడి నుంచి వెళ్లే ముందు, బొత్సకు నమస్కరించి, "అన్నా వెళ్లొస్తా" అంటూ సెలవు తీసుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ దృశ్యం రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. బొత్స చూపిన ఆప్యాయతను, షర్మిల ప్రదర్శించిన గౌరవాన్ని చూసి పలువురు ప్రశంసించారు. ప్రజా సమస్యల విషయంలో రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, కలిసికట్టుగా వ్యవహరించాల్సిన ఆవశ్యకతను ఈ సంఘటన గుర్తు చేసింది. అయితే, అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ముఖ్యమంత్రి జగన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడే షర్మిలతో బొత్స ఇలా మర్యాదగా సమావేశం కావడంపై వైసీపీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.



# Is Delhi Really Lowering the Legal Drinking Age to 21 Minister Reacts

Amid rumours of the Delhi government considering lowering the legal age of drinking beer from 25 to 21, Public Works Department Minister Parvesh Verma has firmly denied any such move.Speaking to PTI, Verma said, "Whatever AAP is claiming is completely baseless. No such decision has been taken, nor has any proposal to reduce the age come before us. There is no such plan,"His clarification comes as reports claimed that the Rekha Gupta government was preparing to reduce the drinking age, bringing it in sync with neighbouring states. The move was aim to end the revenue loss due to black market sales.The clarification comes in response to media reports suggesting that the Rekha Gupta-led administration was reviewing its excise policy, potentially aligning Delhi's drinking age with neighbouring states like Haryana and Uttar Pradesh, where the legal age is 21. The alleged proposal was seen as a measure to curb black-market liquor sales and recover revenue losses.Hybrid retail model: Reintroducing private liquor vendors alongside government-run outlets, a reversal of the AAP government's 2022 decision to scrap private licences following corruption allegations and CBI/ED investigations. Revenue optimization: Addressing the estimated ?4,000-?5,000 crore annual revenue leakage due to cross-border alcohol purchases.Infrastructure upgrades: Considering liquor outlets in malls and commercial hubs to modernize the



retail experience and reduce residential disruption.

## Sushila Karki To Assume Interim Prime Minister Role In Nepal After Protests



Sushila Karki, former Chief Justice of Nepal, will take oath as the country's interim Prime Minister at 8:45 PM today, according to sources. The announcement marks a major breakthrough after days of intense Gen Z-led protests that resulted in the fall of KP Sharma Oli's government.The decision to appoint Karki, 73, as head of the interim government was reached after marathon negotiations between protest leaders, Army Chief Ashok Raj Sigdel, and President Ram Chandra Poudel. Protesters' core demands-dissolving Parliament and naming Karki as interim Prime Minister-were formally accepted. With this, Karki will become Nepal's first-ever woman Prime Minister.Sushila Karki former Chief Justice of Nepal will take oath as the country s interim Prime Minister at 8 45 PM today according to sources The announcement marks a major breakthrough after days of intense Gen Z led protests that resulted in the fall of KP Sharma Oli s government The decision to appoint Karki 73 as head of the interim government was reached after marathon negotiations between protest leaders Army Chief Ashok Raj Sigdel and President Ram Chandra Poudel Protesters core demands dissolving Parliament and naming Karki as interim Prime Minister were formally accepted With this Karki will become Nepal s first-ever woman Prime Minister Preparations for the swearing-in The President is expected to issue a decision on dissolving Parliament soon In the meantime the heads of all security forces have been summoned along with the Speaker of Parliament and the Chairperson of the National Assembly who will also attend the swearing-in ceremony Who is Sushila Karki Karki began her legal career in 1979 as an advocate in Biratnagar steadily rising to prominence She was appointed as a Supreme Court justice in 2009 and in 2016 made history by becoming Nepal s first female Chief Justice Her appointment coincided with a landmark moment when women simultaneously held the country s three highest offices President Speaker of Parliament and Chief Justice Known for her tough stance against corruption Karki earned national recognition after ordering the conviction and imprisonment of sitting minister Jaya Prakash Gupta on corruption charges Academically she completed her Master s degree in Political Science from Banaras Hindu University Varanasi in 1975 followed by a Bachelor s degree in Law from Tribhuvan University Nepal in 1978 She once reflected fondly on her days at Tribhuvan where alongside law she pursued her passion for dance before committing fully to her legal career In 2017 she faced an impeachment motion filed by the ruling coalition accusing her of bias and overstepping her authority in matters such as the appointment of a police chief Despite these political challenges she maintained her reputation as an independent reform-driven judge

Preparations for the swearing-in

The President is expected to issue a decision on dissolving Parliament soon. In the meantime, the heads of all security forces have been summoned, along with the Speaker of Parliament and the Chairperson of the National Assembly, who will also attend the swearing-in ceremony.

Karki began her legal career in 1979 as an advocate in Biratnagar, steadily rising to prominence. She was appointed as a Supreme Court justice in 2009 and, in 2016, made history by becoming Nepal's first female Chief Justice. Her appointment coincided with a landmark moment when women simultaneously held the country's three highest offices-President, Speaker of Parliament, and Chief Justice.Known for her tough stance against corruption, Karki earned national recognition after ordering the conviction and imprisonment of sitting minister Jaya Prakash Gupta on corruption charges.Academically, she completed her Master's degree in Political Science from Banaras Hindu University, Varanasi, in 1975, followed by a Bachelor's degree in Law from Tribhuvan University, Nepal, in 1978. She once reflected fondly on her days at Tribhuvan, where alongside law she pursued her passion for dance, before committing fully to her legal career.In 2017, she faced an impeachment motion filed by the ruling coalition, accusing her of bias and overstepping her authority in matters such as the appointment of a police chief. Despite these political challenges, she maintained her reputation as an independent, reform-driven judge.

## Former Vice President Jagdeep Dhankhar Attends CP Radhakrishnan's Oath-Taking Ceremony



Jagdeep Dhankhar, the former Vice President of India, made his first public appearance since stepping down in July due to health issues. He attended the swearing-in ceremony of his successor, CP Radhakrishnan, at Rashtrapati Bhavan. This event marked a significant moment as Dhankhar had been out of the public eye since his unexpected resignation on July 21.During the ceremony, Dhankhar was seated prominently in the front row alongside Venkaiah Naidu, another former vice president. The two were seen engaged in conversation. Hamid Ansari, also a former vice president, was seated next to Naidu. Sudesh Dhankhar, Jagdeep's wife, accompanied him to the event.The oath-taking ceremony took place in Durbar Hall with President Droupadi Murmu officiating. CP Radhakrishnan was sworn in as India's 15th Vice President. Wearing a red kurta, the 67-year-old leader took his oath in English. His election earlier this week saw him secure a decisive victory over opposition candidate B Sudershan Reddy by 152 votes.Radhakrishnan brings over three decades of public service experience to his new role as Rajya Sabha Chairman. His election is seen as significant for both the BJP and Indian politics at large.Prime Minister Narendra Modi, Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh, and BJP president JP Nadda were present at the ceremony. Former vice presidents Hamid Ansari and Venkaiah Naidu also attended. The event drew attention not only for Radhakrishnan's swearing-in but also for Dhankhar's reappearance. Dhankhar's absence from public life after his resignation raised questions from opposition parties during Parliament's monsoon session. Parties like Trinamool Congress and Congress expressed concerns about the lack of transparency surrounding his departure. Congress leader Rahul Gandhi notably questioned Dhankhar's whereabouts by asking, "Where has the old VP gone?"The ceremony highlighted both a transition in leadership and ongoing political discourse surrounding Dhankhar's sudden exit from office.

## PM Modi Inaugurates Mizoram's First Railway Station, 8,070 Crore Bairabi–Sairang Line Opens



Prime Minister Narendra Modi on Saturday inaugurated Mizoram's first railway station at Sairang, marking a historic moment for the state's connectivity. The inauguration coincided with the completion of the Bairabi-Sairang New Rail Line, a project worth more than ?8,070 crore that links Aizawl to the Indian Railways network for the first time.Located 12 kilometers from the state capital, Sairang railway station was formally opened as Modi flagged off the first passenger trains from the facility. The launch fulfills a decades-old promise of connecting all northeastern capitals to the national railway grid.The 51.38-kilometer Bairabi-Sairang project is considered an engineering feat, featuring 48 tunnels and 142 bridges, including 55 major and 87 minor structures. One of its highlights is Bridge No. 196, which stands at 104 meters-taller than Delhi's Qutub Minar-making it the tallest in Mizoram and the second-highest pier bridge in the country.The project, first conceptualized in 1999, faced repeated delays due to landslides and short working seasons in the hilly terrain. With its completion, Aizawl has now become the fourth northeastern capital to be connected by rail after Guw ahati, Agartala, and Itanagar.Officials said the new line is expected to significantly reduce travel costs and time, boost tourism, and create jobs by improving logistics and trade opportunities. The railway ministry added that the project could eventually extend to the Myanmar border under the Kaladan initiative, enhancing India's cross-border connectivity.In his address, Modi called the project a reflection of the government's vision of inclusive development, stressing that connectivity is the foundation of growth in the Northeast. Mizoram Governor and Union Railway Minister described the project as a milestone achievement, bringing modern infrastructure to one of India's most difficult terrains.The Prime Minister also flagged off the inaugural Rajdhani Express service from Sairang to Delhi's Anand Vihar station. Covering 2,510 kilometers in about 43 hours, it will be the first Rajdhani Express to operate from Mizoram. Additional express services to Kolkata and Guwahati are also planned to expand connectivity.With the opening of the Sairang station, Mizoram steps into a new era of development and integration, with officials expressing confidence that the Bairabi-Sairang line will transform the state's economic and social landscape.

# Dr. Vasudev Vinod Kumar Takes Charge as Collector of Bapatla District



Royal Journalism (Bapatla), September 13: Dr. Vasudev Vinod Kumar officially assumed charge as the Collector of Bapatla District on Saturday. In a grand ceremonial welcome, Incharge JC Gangadhar Goud, Collectorate AO Malli Karjunarao, and other officials honored him with Vedic chants and felicitations. Dr. Vasudev Vinod Kumar initially completed his MBBS degree and became a medical doctor. Later, he was selected for the 2004-2005 IAS batch. He started his career as a Trainee Collector in the erstwhile Anantapur Joint District. He also served as MD of Andhra Pradesh Skill Development Corporation, Sub Collector of Rampachodavaram, Joint Collector of Nellore district, and contributed in Parvathipuram Tribal Welfare, Rural Drinking Water, Mines and Land Departments, among others. On April 3, 2024, he took charge as the Collector of Anantapur District. As part of the recent transfer of 12 Collectors, the State Government appointed Dr. Vinod Kumar as the fourth Collector of Bapatla District. During his speech, the Collector assured the district residents that he would implement government schemes efficiently and work towards providing all necessary facilities to the public. Following the ceremony, he inspected the Collectorate offices and met with the staff members to understand the working procedures in detail.

## Telugu guy beheaded in U.S.: Need For More Measures!




It is already known that the shocking incident involving a Telugu individual in the United States has grabbed all the attention in the world. There are several discussions on the fact that a Telugu individual named Chandra was brutally beheaded by an illegal immigrant in the United States earlier.In this context, there are several posts on social media about how the Indian community in the United States must take relevant security measures in order to stay safe.The posts reference a real incident where Chandra Mouli Nagamallaiah, an Indian motel manager in Dallas, was brutally beheaded by a Cuban national, Yordanis Cobos-Martinez, on September 10, 2025, after a workplace dispute escalated.The worst part here is that the police reports and Indian Consulate statements are confirming the attack occurred in front of Nagamallaiah's family.It highlights a legal nuance: H-1B visa holders like Nagamallaiah are generally barred from owning firearms under 18 U.S.C. 922(y)(2), but exceptions exist via hunting licenses or carry permits, suggesting self-defense options like tasers or pepper spray could have been viable.There is increasing demand for the United States Authority to permit licenses even for immigrant Indian population in the United States.It must be noted that there have been several crime activities against the Indian population in the United States in recent times, and there is desperate need to call for elevated security measures.This shocking incident involving the Telugu individual is absolutely petrifying the Indian community in Dallas and also across the United States. It has to be seen what sort of action the government would be taking henceforth.

## 80% Rejection Rate: Canada Cracks Down on India!


The Canadian international visa issuance policy has taken a significant plunge down and it directly affects the Indian community. In 2025, Canada has made it tougher for international students, especially Indians, to get study visas. Reports say the overall rejection rate for student visas has reached a record 62%, compared to about 52% in 2024.For Indian applicants, the situation is worse, with almost 80% of student visa applications reportedly being rejected.This decline is also visible in the numbers. In the first three months of 2025, Canada issued only around 30,600 study permits to Indian students, compared to more than 44,000 in early 2024 a drop of about 31%.The government has also capped the total number of international study permits at 437,000 for 2025, which is lower than last year.Another big change is the increase in financial proof requirements. From September 1, 2025, a single applicant must show at least CAD $22,895 (about ?14 lakh) in living expenses. For families, the required amount is much higher.Visa rejections are often due to weak financial documents, incomplete applications, or doubts about the applicant's intent to return home after studies. With stricter rules and higher financial demands, Indian students now face more challenges in fulfilling their Canadian education dreams.

## Real Estate Boom in India: 3400 Cr For Just 4 acres




In recent years, the real estate boom in India has been beyond measure, and here is one such story that involves the same and reinstates the kind of enigmatic rise of social infrastructure development that's happening.In this context, the Reserve Bank of India (RBI) has made one of the biggest land deals in Mumbai. It bought 4.61 acres of land at Nariman Point, one of the most expensive business areas in the country, for a massive ?3,472 crore. On top of this, RBI also paid more than ?200 crore as stamp duty.This land earlier belonged to the Mumbai Metro Rail Corporation Ltd (MMRCL). The plot was supposed to be auctioned through a global tender. But in 2023, RBI showed interest in buying it. The tender plan was then cancelled, and the land was transferred directly to RBI.Nariman Point is home to many government offices, courts, and corporate headquarters. Owning land here is a matter of both prestige and strategy. RBI plans to use this space to expand its headquarters and strengthen its presence in Mumbai.For MMRCL, the deal brings in huge revenue, which can be used for metro projects and other needs. The cost works out to about ?753 crore per acre, showing just how valuable land in this area is. This purchase proves that even with new business hubs like BKC and Lower Parel, Nariman Point still holds unmatched importance.

## What A Shocker! India-Pakistan Game Tickets Unsold!



It is an established fact that India and Pakistan have a great cricketing rivalry, and this is also boosted by the prevailing tensions between the two countries. In this context, the upcoming game between India and Pakistan in upcoming Asia Cup tournament is going to grab all the attention.However, this is not turning out to be the case in reality as the facts are different. According to the latest sports report, it is being established that the upcoming game between India and Pakistan is progressing in reduced capacity and even the tickets are not getting sold out.Apparently, nearly 50% of the game venue tickets in Dubai are unsold till now. This is reflecting in the fact that the organisers are also slashing the ticket prices in order to comply with the reduced capacity.It is strange to see that the tickets for India and Pakistan game are also still unsold just a couple of days before the actual game. This doesn't happen often and needs some serious attention from the respective cricketing boards as well.It has to be seen where the saga would end up with reduced ticket prices and the unsold status of the same.It is reportedly intimated that the prices have gone down nearly 30% as the standard tickets which generally cost Rs 11,000 are now costing just Rs 8000. This is variability in the pricing market that could cause repercussions.


## Another Tragedy: Hyd Youth Dies In Car Crash!



These days we are hearing many cases of Telugu youth meeting with fatal accidents that are claiming their lives in the United States. A tragic road accident in the United States has claimed the life of a young student from Hyder abad.The victim, Mohammed Zahid, was just 20 years old and had moved to the US in July 2024 to study at the University of Bridgeport. He was pursuing a course in health sciences and was staying in Connecticut.On September 7, Zahid was returning to his dorm after attending college when his vehicle met with a serious accident. He was immediately shifted to St. Vincent Medical Center at Hartford Healthcare. Despite doctors' efforts, he could not survive and passed away while undergoing treatment.Zahid was a resident of Old Malakpet in Hyderabad and the son of Mohammed Ismail. His sudden death has left his family and friends devastated. The news has also caused deep sorrow among the Telugu community in the US.Local politician Amjed Ullah Khan appealed to the Indian External Affairs Ministry, the Indian Embassy in Washington, and the Consulate General in New York to make urgent arrangements to bring Zahid's body back to Hyderabad.He also requested Telangana Chief Minister Revanth Reddy to extend support to the grieving parents in this difficult time.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# ఒమన్‌పై గెలిచి.. భారత్‌కు పాక్ కెప్టెన్ సవాల్!




ఆసియా కప్‌లో భాగంగా ఒమన్‌తో జరిగిన మ్యాచ్ లో విజయం సాధించి నప్పటికీ.. తమ జట్టు బ్యాటింగ్‌లో ఇంకా చాలా మెరుగుపడాల్సిన అవసరం ఉందని పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా అభిప్రాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 160 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఒమన్ జట్టు 67 పరుగులకే ఆలౌట్ అయి, 93 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఒమన్ బౌలర్లు రాణించినా, బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అయితే భారత్‌తో కీలక మ్యాచ్‌కు ముందు పాకిస్తాన్ బ్యాటింగ్ బలహీనతలు బయటపడటం ఆందోళన కలిగిస్తోంది. మ్యాచ్ అనంతరం పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా మీడియాతో మాట్లాడుతూ.. జట్టు ప్రదర్శనపై పూర్తి విశ్లేషణను పంచుకున్నాడు.సల్మాన్ అలీ ఆఘా మాట్లాడుతూ.. "బ్యాటింగ్‌లో మేము ఇంకా కష్టపడాలి. ముఖ్యంగా టాపార్డర్ వైఫల్యం మమ్మల్ని కొంత నిరాశపరిచింది. అయితే, మా బౌలింగ్ విభాగం మాత్రం అద్భుతంగా రాణించింది. మా బౌలర్లు ఒమన్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేయగలిగారు. ముఖ్యంగా మా స్పిన్నర్లు చాలా బాగా బౌలింగ్ చేశారు. షాహీన్ అఫ్రిది తన రెండో స్పెల్‌లో, అలాగే ఫహీమ్ అష్రఫ్ కూడా అద్భుతంగా బౌలింగ్ చేశారు. మాకు ముగ్గురు ప్రధాన స్పిన్నర్లు ఉన్నారు, వారందరూ ఒకరికొకరు భిన్నంగా ఉంటారు. బౌలింగ్‌లో మంచి ఆప్షన్లు ఉండటం మాకు బలం" అని ఆగా బౌలింగ్ యూనిట్‌ను ప్రశంసించాడు. "యూఏఈ లాంటి పిచ్‌లపై స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తారు, అందుకే మా జట్టులో ఎక్కువ మంది స్పిన్నర్లు ఉండటం ఒక మంచి విషయం" అని పేర్కొన్నాడు.ఈ మ్యాచ్‌లో తమ జట్టు సాధించిన స్కోరుపై సల్మాన్ అలీ ఆఘా మాట్లాడుతూ, "మేము ఎన్ని పరుగులు చేయాలనేది చెప్పడం కష్టం. కానీ,మ్యాచ్ మొదలైన తీరు చూస్తే, మేము సులభంగా 180 పరుగులకు పైగా చేసి ఉండాలి ్సంది. కానీ క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం." అని అన్నాడు .సెప్టెంబర్ 14న భారత్‌తో జరగబోయే కీలక మ్యాచ్ గురించి ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తూ.. "మేము గత 2-3 నెలలుగా చాలా మంచి క్రికెట్ ఆడుతున్నాం. ఈ మాట పదేపదే చెబుతున్నాను. మేము మా ప్రణాళికలను కరెక్ట్‌గా అమలు చేయగలిగితే, ప్రపంచంలోని ఏ జట్టునైనా ఓడించగలం. భారత్‌తో జరిగే మ్యాచ్‌లో మా బలాబలాలను నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం" అని సల్మాన్ అలీ ఆఘా పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌లో బలహీనతలను అధిగమించి, భారత్‌తో జరిగే పోరులో పాకిస్తాన్ ఏ విధంగా రాణిస్తుందో చూడాలి.

# సాల్ట్ ఫిల్ చేశాడు: టీ20లో ఎన్ని అద్భుతాలు జరగాలో.. అన్నీ జరిగాయి

ఇంగ్లాండ్ చరిత్ర నెలకొల్పింది. అసాధ్యం అనుకున్న దాని సుసాధ్యం చేసింది. టీ20 ఇంటర్నేషనల్స్ లో 300 పరుగులకు పైగా స్కోర్ సాధించింది. దక్షిణాఫ్రికా బౌలింగ్ ను చీల్చి చెండాడింది. అదే స్థాయిలో బౌలింగ్ లోనూ మెరుపులు మెరిపించిందా ఇంగ్లీష్ టీమ్. ఏకంగా 146 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఓ టీ20 మ్యాచ్ లో ఎన్ని అద్భుతాలు జరగాలో.. అన్నీ జరిగిపోయాయి ఈ మ్యాచ్ లో. బ్యాటింగ్, బౌలింగ్ లో ఎదురులేదనిపించుకుంది.శుక్రవారం రాత్రి ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలుత బ్యాటింగ్ కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లల్లో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఏకంగా 304 పరుగులు చేసింది. తొలి ఓవర్ నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డారు ఓపెనర్లు ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్. ఆకాశమే హద్దుగా చెలరేగారు. భారీ సిక్సర్లు, బుల్లెట్ల వంటి ఫోర్లతో మెరుపులు మెరిపించారు. గుక్క తిప్పుకోనివ్వని, చూపు మరల్చుకోనివ్వని బ్యాటింగ్ తో ధ్వంస రచన సాగించారు.ఈ క్రమంలో ఫిల్ సాల్ట్ 60 బంతుల్లో 141 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. ఇందులో 15 ఫోర్లు, ఎనిమిది భారీ సిక్సులు ఉన్నాయి. మరో ఓపెనర్ జోస్ బట్లర్ కూడా అదే రేంజ్ లో ఆడాడు. 30 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, ఏడు సిక్సర్లతో 83 పరుగులు బాదాడు. జాకబ్ బేథెల్- 26, కేప్టెన్ హ్యారీ బ్రూక్- 21 బంతుల్లో 41 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. వీరి బ్యాటింగ్ రేంజ్ ఏ స్థాయిలో ఉందంటే.. మెరికల్లాంటి దక్షిణాఫ్రికా బౌలర్లు ఒక్కో ఓవర్ కు 15 చొప్పున పరుగులను సమర్పించుకోవాల్సి వచ్చింది.మార్కో జెన్ సెన్- 60, కగిసొ రబడ- 70, లిజాడ్ విలియమ్స్- 62, జోర్న్ ఫర్ట్యూన్- 52, క్వెనా ఎంఫాకా- 41, ఎయిడెన్ మార్క్ రమ్ ఒక్క ఓవర్ కే 19 పరుగులు ఇచ్చుకున్నారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన దక్షిణాఫ్రికా ఏ మాత్రం పోరాడలేకపోయింది. 16.1 ఓవర్లల్లో 158 పరుగులకే ఆలౌట్ అయింది.కేప్టెన్ ఎయిడెన్ మార్క్ రమ్ ఒక్కడే టాప్ స్కోరర్. 20 బంతుల్లో 41 పరుగులు చేశాడీ ఓపెనర్. రియాన్ రికెల్టన్- 20, ప్రిటోరియస్- 2, డెవాల్డ్ బ్రెవిస్- 4, ట్రిస్టన్ స్టబ్స్- 23, డొనొవన్ ఫెర్రీరా- 23, మార్కో జెన్ సెన్- 0, జోర్న్ ఫొర్ట్యూన్- 32, కగిసొ రబడ- 9, క్వెనా ఎంఫాకా- 0, పరుగులు చేశారు.డగౌట్ సలహాలు తీసుకోని ఏకైక ఐపీఎల్ కెప్టెన్ అతనే: రికీ పాంటింగ్డగౌట్ సలహాలు తీసుకోని ఏకైక ఐపీఎల్ కెప్టెన్ అతనే: రికీ పాంటింగ్ ఈ మ్యాచ్ లో ఎన్నో రికార్డులు తుడిచిపెట్టుకుపోయాయి. కొత్తవి మొలకెత్తాయి. 146 పరుగుల భారీ తేడాతో ఇంగ్లాండ్ విజయం సాధించింది. ఇది ఆ జట్టు టీ20 చరిత్రలో అత్యధిక పరుగుల తేడాతో గెలిచిన మ్యాచ్‌గా నిలిచింది.ఫిల్ సాల్ట్.. సాల్ట్ అజేయంగా 141 పరుగులు చేసి ఇంగ్లాండ్ తరఫున ఫాస్టెస్ట్, హయ్యెస్ట్ టీ20 సెంచరీని నమోదు చేశాడు.టీ20 ఇంటర్నేషనల్స్ లో 300 పరుగులు దాటడం ఇది మూడోసారి. ఇదివరకు జింబాబ్వే- గాంబియా మ్యాచ్ లో 344, నేపాల్- మంగోలియా గేమ్ లో 314 పరుగులు నమోదయ్యాయి.కోహ్లీ, సచిన్ కాదు.. అతనే నా ఫేవరేట్ టీమిండియా ప్లేయర్: క్రిస్ గేల్కోహ్లీ, సచిన్ కాదు.. అతనే నా ఫేవరేట్ టీమిండియా ప్లేయర్: క్రిస్ గేల్ బట్లర్ 30 బంతుల్లో 83 పరుగులు చేశాడు. ఈ క్రమంలో ఇందులో 18 బంతుల్లోనే అర్ధ సెంచరీని అందుకున్నాడు. ఇది ఇంగ్లాండ్ తరఫున మూడో హాఫ్ సెంచరీ.

# దసరాకి చిరు, బాలయ్య.. ప్లాన్ సెట్..!




దసరా వస్తుంది అంటే సినిమాల పండగ అన్నట్టే. ఐతే రిలీజ్ అయ్యే సినిమాలతో పాటు కొత్త సినిమాల అనౌన్స్ మెంట్ కూడా ఫ్యాన్స్ కి కొత్త ఉత్సాహం ఇస్తుంది. దసరా రోజు రెండు క్రేజీ కాంబినేషన్ సినిమాలు ప్రకటన వస్తుందని తెలుస్తుంది. అందులో ఒకటి మెగాస్టార్ చిరంజీవి, బాబీ కాంబినేషన్ కాగా.. మరొకటి నట సింహం బాలకృష్ణ గోపీచంద్ మలినేని కాంబినేషన్. ఆల్రెడీ రెండేళ్ల క్రితం ఈ రెండు కాంబినేషన్స్ లో సినిమాలు వచ్చాయి.చిరంజీవితో బాబీ వాల్తేరు వీరయ్య సినిమా చేశాడు. గోపీచంద్ మలినేని బాలయ్యతో వీర సింహా రెడ్డి చేశాడు. ఈ రెండు సినిమాలు 2023 సంక్రాంతికి పోటీ పడ్డాయి. రెండు సినిమాలు ఫ్యాన్స్ ని సాటిస్ఫై చేశాయి. ముఖ్యంగా అభిమాన హీరోని డైరెక్ట్ చేసే ఛాన్స్ రావడంతో బాబీ, గోపీచంద్ మలినేని ఇద్దరు కూడా ఎగ్జైట్ అయ్యారు. అందుకే ఆ స్టార్స్ మీద ఉన్న ప్రేమను సినిమా రూపంలో చూపించారు.ఐతే చిరుతో బాబీ, బాలయ్యతో గోపీచంద్ రెండోసారి కలిసి చేస్తున్న సినిమాలు నెక్స్ట్ లెవెల్ ప్లాన్ తో వస్తున్నారట. వీర సింహా రెడ్డితో బాలయ్యని పర్ఫెక్ట్ గా హ్యాండిల్ చేసిన గోపీచంద్ జాత్ తర్వాత చేస్తున్న సినిమా కాబట్టి నేషనల్ లెవెల్ లో సినిమా ఉండేలా చూస్తున్నారట.ఇక చిరంజీవి బాబీ కాంబో లో వాల్తేరు వీరయ్య రాగా ఈసారి ఒక సీరియస్ యాక్షన్ మూవీగా ఈ కాంబినేషన్ సినిమా వస్తుంది. ఆల్రెడీ మొన్న చిరంజీవి బర్త్ డే రోజు ఒక మాస్ పోస్టర్ తో ఈ కాంబో అనౌన్స్ మెంట్ జరిగింది. ఐతే దసరాకి ఈ రెండు సినిమాల అనౌన్స్ మెంట్ కుదిరితే పూజా కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలుస్తుంది.ప్రస్తుతం బాలయ్య అఖండ 2 పనుల్లో ఉన్నాడు. ఆ సినిమా డిసెంబర్ రిలీజ్ ఉంటుందని టాక్. మరోపక్క చిరంజీవి అనిల్ రావిపూడితో చేస్తున్న మన శంకర ప్రసాద్ ని పూర్తి చేయాలని చూస్తున్నారు. ఆ సినిమా 2026 సంక్రాంతికి వస్తుంది. సో ఈ రెండు కాంబినేషన్ మూవీస్ ఫ్యాన్స్ కి మంచి మాస్ ట్రీట్ ఇస్తాయని చెప్పొచ్చు. చిరంజీవి బాబీతో పాటు శ్రీకాంత్ ఓదెలతో ఒక సినిమా ప్లాన్ చేశాడు. ది ప్యారడైజ్ సినిమా పూర్తైన తర్వాత చిరు సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లాలని చూస్తున్నాడు శ్రీకాంత్. బాలయ్య మాత్రం అఖండ 2 పూర్తైన తర్వాత గోపీచంద్ సినిమా మొదలు పెడతారని తెలుస్తుంది.

# సూరి మరీ ఇంత సైలెంట్ అయితే ఎలా?



రెండు దశాబ్దాల సినీ ప్రయాణంలో స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి చేసిన సినిమాలు ఎన్ని? అంటే పది సినిమాలు మాత్రమే. అతనొక్కడే నుంచి ఏజెంట్ వరకూ ఆయన చేసినవి పది చిత్రాలే. దీంతో సినిమాలు చేయడంలో సురేందర్ రెడ్డి డెడ్ స్లో అని చెప్పొచ్చు. సురేందర్ రెడ్డితో పాటు వచ్చిన దర్శకులు చాలా సినిమాలు పూర్తి చేసారు. కానీ సూరి మాత్రం రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్నా? అంతే స్లోగా పని చేస్తున్నారు. హిట్స్ ఉన్నా? లేకపోయినా ఆయన సినిమాలు చేసే విధానమే అంత. సాధారణంగా ఫెయిలైన తర్వాత అవకాశాలు రాక చాలా మంద దర్శకులు ఖాళీగా ఉంటారు.కానీ సూరి మాత్రం అందుకు భిన్నం. భారీ బ్లాక్ బస్టర్ ఖాతాలో ఉన్నా తదుపరి ప్రాజెక్ట్ విషయంలో ఏళ్లకు ఏళ్లు సమయం తీసుకుంటారు. కెరీర్ ఆరంభం నుంచి ఆయన ఇదే విధానంలో సినిమాలు చేసుకుంటూ వస్తు న్నారు. చివరిగా మూడేళ్ల క్రితం అక్కినేని వారసుడు అఖిల్ తో %-%ఏజెంట్%-% సినిమా చేసిన సంగతి తెలిసిందే. భారీ అంచనాల మధ్య పాన్ ఇండియాలో రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ చివరి నిమిషయంలో ఫలితం ముందే గమనించిన సూరి రీజనల్ మార్కెట్ కే పరిమితం చేసారు. ఆ సినిమా ఫ్లాప్ అయిన తర్వాత మళ్లీ సూరి ఇంత వరకూ కొత్త ప్రాజెక్ట్ మొదలు పెట్టలేదు.అయితే ఇప్పటి వరకూ సూరి తీసుకన్న గ్యాప్ వేరు...ఇప్పుడొస్తున్న గ్యాప్ వేరుగా పరిశ్రమలో కనిపిస్తోంది. ఇప్పుడా యన తొందర పడుతున్నా? హీరోలు తొందరపడే పరిస్థితి లేదు. కథల విషయంలో స్టార్ హీరోలంతా ఆచితూచి అడుగులు వేస్తున్నారు. టైర్-2 హీరోలు, మీడియం రేంజ్ హీరోలు కూడా దర్శకుడి ట్రాక్ అన్ని రకాలుగా చెక్ చేసి అవకాశం ఇస్తున్నారు. స్టోరీ సెలక్షన్ లో ఇన్నోవేటివ్ గా ఉంటున్నారు. అలాంటి కథలొస్తే అనుభవంతో పని లేకుం డా ఒకే చేస్తున్నారు. సూరి కి పవన్ కళ్యాణ్ తో కమిట్ మెంట్ ఉంది. కానీ ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కేది ఎప్పుడు? అన్నది మాత్రం క్లారిటీ లేదు.సూరి అలసత్వం...పవన్ బిజీ షెడ్యూల్ కారణంగా ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుంది? అన్న దానిపై సరైన స్పష్టత రావడం లేదు. వచ్చే ఏడాది ఉంటుందని సోషల్ మీడియాలో ప్రచారం తప్ప అది జరుగుతుందా? లేదా? అన్నది చూడాలి. అయితే సూరి మాత్రం మునుపటిలా డల్ గా ఉంటే పనవ్వదు. పోటీలో నెట్టుకు రావాలంటే తాను కూడా అంతే యాక్టివ్ గా పని చేయాలని ఫిలిం సర్కిల్స్ లో చర్చకు దారి తీస్తోంది. ప్రధానంగా డైరెక్టర్ల మధ్య పోటీ ఎక్కువవుతోన్న తరుణంలో సూరి స్పీడప్ అవ్వాలని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. మరి ఆయన మనసులో ఏముందో.

# రాజా సాబ్ అక్కడ టఫ్ ఫైట్ తప్పదా..?

రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమా 2026 సంక్రాంతికి రిలీజ్ ఫిక్స్ చేశారు. జనవరి 9న ఈ సినిమా రిలీజ్ ఉంటుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాను మారుతి డైరెక్ట్ చేస్తున్నారు. హర్రర్ థ్రిల్లర్ విత్ ఎంటర్టైనర్ గా రాబోతుంది. రాజా సాబ్ టీజర్ తోనే సినిమా శాంపిల్ చూపించి సర్ ప్రైజ్ చేశారు. ఈ సినిమాతో పాటు సంక్రాంతికి తెలుగులో చాలా రిలీజ్ లు ఉన్నాయి. మన శంకర వర ప్రసాద్, రవితేజ 76వ సినిమా, శర్వానంద్ నారి నారి నడుమ మురారి సినిమాలు ప్రభాస్ రాజా సాబ్ కి పోటీ వస్తున్నాయి.ఐతే మన దగ్గర ఎన్ని సినిమాలు వచ్చినా ఎవరి ఫ్యాన్ బేస్ వారికి ఉంటుంది కాబట్టి తట్టుకోవచ్చు. సినిమాలు బాగుంటే అన్నిటినీ చూసి హిట్ చేస్తారు మన



ఆడియన్స్. ఐతే రాజా సాబ్ కి బాలీవుడ్ లో కూడా భారీ రిలీజ్ ప్లాన్ ఉందట. ఎటొచ్చి తమిళ్ లోనే రాజా సాబ్ కి కాస్త కష్టమయ్యేలా ఉంది. ఈ సినిమాతో పోటీగా ఆల్రెడీ సంక్రాంతికి దళపతి విజయ్ జన నాయగన్ వస్తుంది. విజయ్ చివరి సినిమా అవ్వడం వల్ల ఈ మూవీపై ఫ్యాన్స్ చాలా క్రేజీగా ఉన్నారు.ఇక దీనితో పాటు శివ కార్తికేయన్ పరాశక్తి సినిమా కూడా సంక్రాంతికి రిలీజ్ ఫిక్స్ చేశారు. జనవరి 9న జన నాయగన్ వస్తుంటే జనవరి 14న పరాశక్తి రిలీజ్ డేట్ లాక్ చేశారు. రెండు సినిమాల మధ్య ఐదురోజులు గ్యాప్ ఉంది. ఐతే జనవరి 9న రాజా సాబ్ కూడా రిలీజ్ అవుతుంది. మిగతా భాషల్లో ఎలా ఉన్నా తమిళ్ లో మాత్రం రాజా సాబ్ కి ఫైట్ తప్పేలా లేదు. అసలే తెలుగు సినిమాలు తమిళ్ లో అంతగా పర్ఫార్మ్ చేయవన్న టాక్ ఉంది. బాహుబలి, పుష్ప సినిమాలు ఆడాయి మిగతా సినిమాలు అంతగా ఆడలేదు.రాజా సాబ్ కి సోలో రిలీజ్ దక్కితే ఏమో కానీ ఓ పక్క దళపతి విజయ్, మరోపక్క శివ కార్తికేయన్ సినిమా ఎటాక్ చేస్తున్నాయి. కోలీవుడ్ లో రాజా సాబ్ గట్టి పోటీ ఫేస్ చేయబోతుంది. రాజా సాబ్ సినిమా లో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్స్ గా నటించారు. రాజా సాబ్ సినిమాకు థమన్ మ్యూజిక్ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుంది. టీజర్ లోనే థమన్ తన మార్క్ చూపించాడు.

# నటి కాకపోయి ఉంటే డిజైనర్ అయ్యేదానిని: కీర్తి సురేష్

నటి మేనక కుమార్తె కీర్తి సురేష్. సహజంగానే ఫిల్మీ ఫ్యామిలీ నుంచి వచ్చిన కీర్తి నటిగా ఈజీగా ప్రజలకు కనెక్టయిపోయింది. తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో పెద్ద స్టార్ అయింది. కెరీర్ ఆరంభమే మహానటి లాంటి బయోపిక్ చిత్రంలో లెజెండరీ సావిత్రి పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించిన కీర్తి సురేష్ కి జాతీయ ఉత్తమ నటి అవార్డు దక్కింది. ఆ తర్వాత టాలీవుడ్ లో యువహీరోల సరసన నటిస్తూనే, అగ్ర హీరోల సినిమాల్లోను అవకాశం అందుకుంది.చూస్తుండగానే దశాబ్ధం కెరీర్ రన్ పూర్తి చేసింది. పన్నెండేళ్లుగా ఈ బ్యూటీ సినీరంగంలో కథానాయికగా రాణించడం అంటే అంత సులువు కాదు. కథానాయికలకు మైలేజ్ తక్కువ. కానీ కీర్తి ఉత్తమ పెర్ఫామర్ గా నిరూపించుకుంటూ కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది. తాజాగా ఎల్లే డిజిటల్ కవర్ పేజీపై ముఖచిత్రంగా కనిపించింది ఈ బ్యూటీ.ఎల్లే డిజిటల్ ఇంటర్వ్యూలో కీర్తి పలు ఆసక్తికర విషయాలను రివీల్ చేసింది. ఒకవేళ తను నటి అవ్వకపోతే కనీసం స్టైలిస్ట్ లేదా మోడల్ గా కొనసాగేది. ప్రారంభం నటి అవ్వాలని ఇక్కడికి రాలేదు. మోడల్ లేదా స్టైలిస్టుగా రాణించాలని అనుకుంది. కానీ అనూహ్యంగా తన తల్లి మేనక బాటలోనే కీర్తి నటి అయింది. పెద్ద స్థాయికి ఎదిగింది. కీర్తి ప్రయోగాత్మకతను ఎల్లే మ్యాగజైన్ కీర్తించింది. తన తల్లిదండ్రుల నుంచి కళ అబ్బిందని కూడా తన కథనంలో పేర్కొంది. సినీరంగంలో అడుగుపెట్టే ముందు స్టడీస్ పూర్తి చేయాలని తల్లిదండ్రులు పట్టుబట్టారు. దానికి కీర్తి సురేష్ అంగీకరించారు.నటనలో ప్రయత్నించే ముందు గ్రాడ్యుయేషన్ పూర్తి చేయాలని నాన్నగారు అడిగినా నాకు ప్లాన్ బి ఉందని కీర్తి చెప్పింది. నేను స్టైలిస్ట్ లేదా మోడల్‌గా పనిచేయడానికి సిద్ధమయ్యాను... చివరికి నటనారంగంలోకి ప్రవేశించేందుకు ఫ్యాషన్ డిజైనింగ్ చదివాను! అని గుర్తుచేసుకుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM